సీమవార్త

రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 ఆదివారం 8 నవంబర్ 2026

పుట్టపర్తి లో... జన సేన జెండా ఎగరేసిన చిలకం.

పుట్టపర్తి మండలం జడ్పీటిసి జనసేన అభ్యర్థిగా... చిలకం మధుసూదన్ రెడ్డి విజయం.

పుట్టపర్తి నవంబర్ 7 సీమ వార్త.



పుట్టపర్తి మండల జెడ్పీటీసీ కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి 2597 వేల ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించారు.ఈ సందర్భంగా చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి, అమూల్యమైన ఓట్లతో ఆశీర్వదించిన పుట్టపర్తి మండల ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విజయానికి కృషి చేసిన పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డికి, మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ్ రెడ్డికి మరియు జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీల నాయకులకు, కార్యకర్తలకు, వీర మహిళలకు, యువతకు, అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఎన్నికల ప్రచారంలో అడుగడుగునా అండగా నిలిచి, సహకరించిన ప్రతి ఒక్కరికీ కూడా పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. పుట్టపర్తి మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చి మరోసారి ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

పరిషత్ లో..... "పచ్చ"ని పౌరుషం..!!





.....ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే ప్రజా పాలనకు నిదర్శనం: మంత్రి సవిత

....కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజలు మరోసారి పట్టం కట్టారు

....ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలిలి

....విజయం సాధించిన కూటమి అభ్యర్థులకు మంత్రి సవిత అభినందనలు





పులివెందులలో.... నైతిక విజయం వైసీపీదే...!!

పులివెందుల నవంబర్ 7 (సీమ వార్త)



పులివెందులలోని వైఎస్ఆర్ సీపీ క్యాంప్ కార్యాలయంలో కడప జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎన్ని అడ్డంకులు సృష్టించినా వైసీపీ విజయాన్ని ఆపలేకపోయారూ..వైసీపీ నేతలు నామినేషన్ల నుంచి పోలింగ్ వరకు అడుగడుగునా ఇబ్బందులు సృష్టించారూ.నామినేషన్ల సమయంలోనే అభ్యర్థులను అడ్డుకున్నారని విమర్శలు చేశారు.. ప్రచారం, పోలింగ్ ప్రక్రియలోనూ అధికార దుర్వినియోగం జరిగిందనీ అన్నారు..పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని ఎన్నికలను అపహాస్యం చేశారని విమర్శించారు..తప్పుడు కేసులతో వైసీపీ నాయకులు, కార్యకర్తలను వేధించారని..ఎన్నికల సమయంలో వైసీపీ కార్యకర్తలపై భారీగా కేసులు నమోదు చేశారు..307 సెక్షన్‌తో పాటు వందలాది మందిపై కేసులు పెట్టారని ఎంపీ ఆరోపణలు చేశారు. కేసుల భయంతో కార్యకర్తలు వెనక్కి తగ్గకుండా పోరాడారని అన్నారు.2021లో కుప్పంలో టీడీపీ ఓటమిని మనసులో పెట్టుకునే చంద్రబాబు కక్ష సాధింపు చర్యలకు దిగారని ఆరోపించారు.పులివెందుల ఎన్నికల్లో బూత్ క్యాప్చరింగ్, బూత్ స్పీకింగ్ జరిగాయని అన్నారు. లింగాల మండలంలో 33పోలింగ్ బూత్‌లకు గాను 14 బూత్‌లలో రిగ్గింగ్ జరిగిందని అన్నారు.. లింగాలలో అక్రమాల వల్లే టీడీపీకి విజయం సాధించిందని అన్నారు. వేముల మండలంలో 1,569 ఓట్ల మెజారిటీతో వైఎస్సార్‌సీపీ విజయం.వేంపల్లి జడ్పీటీసీ స్థానంలో 19192 ఓట్ల మెజారిటీతో వైసీపీ గెలిచిందన్నారు.వేంపల్లి ప్రజలు మరోసారి వైఎస్సార్‌సీపీపై అభిమానాన్ని చాటారన్న నేతలు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా పోటీ చేసినా వైసీపీకి ప్రజలు పట్టం కట్టారని అన్నారు.పులివెందుల నియోజకవర్గంలో వైసీపీకి మొత్తం 55,495 ఓట్ల ఆధిక్యం తెలిపారు.. పులివెందుల మున్సిపాలిటీలో 66 పోలింగ్ బూత్‌లలో ఎన్నికలు జరిగాయని అన్నారు.నాలుగు మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో 166 పోలింగ్ బూత్‌లలో ఎన్నికల ప్రక్రియ కార్యకర్తల పోరాటానికి ఈ విజయాన్ని అంకితం చేస్తున్నామని అన్నారు..

కష్టకాలంలో పార్టీ కోసం నిలబడిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు..

మడకశిర ప్రజల చిరకాల స్వప్నం సాకారం.

వచ్చే మార్చి నాటికి రైలు సర్వీసులు ప్రారంభం: కేంద్ర మంత్రి వి. సోమన్న.

మడకశిర నవంబర్ 07 సీమ వార్త







తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి శనివారం కేంద్ర రైల్వేమంత్రి సోమన్నతో కలిసి కార్యక్రమాలు చేపట్టారు.శనివారం మడకశిరలో రైల్వే స్టేషన్ నిర్మాణ పనులను కేంద్ర రైల్వే శాఖ రాష్ట్ర మంత్రి వి. సోమన్న శనివారం పరిశీలించారు. ఈ పర్యటనలో సత్యసాయి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సోమన్న మాట్లాడుతూ.. మడకశిర ప్రజల రవాణా ఇబ్బందులను తొలగించేలా పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, వచ్చే ఏడాది మార్చి నాటికి మడకశిరలో రైల్వే సేవలు అధికారికంగా అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, మున్సిపల్ చైర్మన్ గుండుమల శారద రాధాకృష్ణ, అలాగే స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో కూటమి కుటుంబ సభ్యులు హాజరై ఈ పర్యటనను విజయవంతం చేశారు.

ఆలస్యంగా ప్రారంభమైన ఎంపీటీసీ జడ్పిటిసి అభ్యర్థుల ఓట్ల లెక్కింపు

ప్రారంభంలో పోస్టల్ బ్యాలెట్ ల లెక్కింపులో టిడిపికి ఆదిక్యం



అమరాపురం నవంబర్ 7 సీమవార్త అమరాపురం మండల జిల్లా పరిషత్, మండల పరిషత్తు స్థానిక సంస్థల ఎన్నికల ఓట్ల లెక్కింపును శనివారం మడకశిర పట్టణంలోని ఒకేషనల్ కళాశాలలో మడకశిర ఆర్డీవో నాగలక్ష్మి పరిరక్షణలో అమరాపురం మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి సయ్యద్ హపిజూల్లా, ఎంపీడీవో రామారావుల సమక్షంలో ఉదయం 8 గంటలకు ప్రారంభించాల్సి ఉండగా కొంత ఆలస్యంగా ఓట్ల లెక్కింపు ప్రారంభించడమైనది. ఓట్ల లెక్కింపులో భాగంగా ప్రారంభంలో పోస్టల్ బ్యాలెట్ లను టిడిపికి 75 వైకాపాకు 37, సిపిఎం కాంగ్రెస్లకు ఒక్కొక్కటి చొప్పున పడినాయి. 5 బ్యాలెట్ ఓట్లు చెల్లనివిగా గుర్తించినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు టిడిపి అభ్యర్థి శివరుద్రప్పకు 85, వైకాపా అభ్యర్థి హలుకూరు కాంతరాజుకు34 ఓట్లు జడ్పిటిసి అభ్యర్థులకు పడినట్లు అధికారులు తెలిపారు. మండల వ్యాప్తంగా 16 ఎంపీటీసీ స్థానాలు ఉండగా ఇప్పటివరకు ఓట్ల లెక్కింపు చేపట్టిన వివరాలు ప్రకారం వి. అగ్రహారం ఎంపిటిసి స్థానానికి పోటీ చేసిన టిడిపి తరపున పోటీ చేసిన కళ్యాణమ్మ, తన సమీప ప్రత్యర్థి వైకాపా అభ్యర్థి మోహన్ పై 378 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అమరాపురం 1 ఎంపీటీసీ స్థానానికి టిడిపి తరపున పోటీ చేసిన రాఘవేంద్ర, తన సమీప ప్రత్యర్థి వైకాపా అభ్యర్థి గాదిరప్పపై211 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. తమ్మడేపల్లి 1 ఎంపిటిసి స్థానానికి వైకాపా తరుపున పోటీ చేసిన సునీతమ్మ, తన సమీప ప్రత్యర్థి టిడిపి తరపున ఎంపిటిసి అభ్యర్థిగా పోటీ చేసిన త్రివేణి పై 63 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అదేవిధంగా వలస ఎంపిటిసి స్థానానికి టిడిపి తరఫున పోటీ చేసిన శ్వేత నగేష్, తన సమీప ప్రత్యర్థి వైకాపా ఎంపిటిసి అభ్యర్థి శివకుమార్ పై 483 ఓట్ల మెజారిటీతో విజయం సాధించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ప్రకటించారు. రాత్రి 8 గంటలైనా కూడా ఎన్నికల కౌంటింగ్ కొనసాగుతుంది. ఎంపీటీసీ స్థానాల చేస్తున్న కౌంటింగ్ సందర్భంగా ఇది పూర్తయ్యేదాకా జెడ్పిటిసి ఎన్నికల కౌంటింగ్ రాత్రి కొనసాగుతున్నది.

శాస్త్రీయ ఆలోచనలకు సి.వి. రామన్ పరిశోధనలు మార్గదర్శకం



ప్రొద్దుటూరు, నవంబర్ 7, (సీమ వార్త) : భారతదేశానికి ప్రపంచ శాస్త్రరంగంలో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన నోబెల్ బహుమతి గ్రహీత, భారతరత్న డాక్టర్ సర్ చంద్రశేఖర వెంకట రామన్ జీవితం ప్రతి విద్యార్థికీ స్ఫూర్తిదాయకమని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. శనివారం స్థానిక ఉపాధ్యాయ సేవా కేంద్రంలో సి.వి. రామన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. కాంతి పరిక్షేపణంపై సి.వి. రామన్ చేసిన పరిశోధనలు ప్రపంచ శాస్త్రరంగంలో భారతదేశ ఖ్యాతిని ఇనుమడింపజేశాయని తెలిపారు. 1928 ఫిబ్రవరి 28న ఆయన కనుగొన్న 'రామన్ ఎఫెక్ట్'కు గుర్తింపుగా 1930లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించిందని గుర్తుచేశారు. ఈ ఆవిష్కరణకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనాత్మక ఆలోచనలు పెంపొందించేందుకు మహనీయుల జీవిత చరిత్రలు దోహదపడతాయని అన్నారు. గొప్ప ఆవిష్కరణలకు సంపద కంటే ఆసక్తి, పరిశీలన, నిరంతర కృషి, ప్రశ్నించే తత్వం ముఖ్యమని వివరించారు. చిన్న ప్రశ్నతో ప్రారంభమైన ఆలోచన ప్రపంచాన్ని మార్చే ఆవిష్కరణకు దారితీయవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ క్లబ్ కార్యదర్శి తిరుమల కొండు, జిల్లా కన్వీనర్ పి. శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర సమన్వయకర్త విజయ్ మోహన్ రెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, సూరారెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు గోపీనాథ్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యుడు డాక్టర్ టి.డి. వరుణ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, డాక్టర్ పంజగల మధుసూధన్ బాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణరెడ్డి, నాగేందర్ రెడ్డి, మాధవి, సుబ్బరాయుడు, తేజ తదితరులు పాల్గొన్నారు.

ముడుంపాడు ఎంపీటీసీగా బుక్కే సురేష్ నాయక్.....

డిక్లరేషన్ పత్రం అందజేసిన ఎన్నికల అధికారి....



టి సుండుపల్లి, నవంబర్ 7సీమ వార్త సుండుపల్లి మండలంలోని ముడుంపాడు ఎంపీటీసీ స్థానంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన బుక్కే సురేష్ నాయక్‌కు ఎన్నికల అధికారి డిక్లరేషన్ పత్రాన్ని అందజేశారు. ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందిన ఆయనకు అధికారికంగా ఎన్నికైనట్లు ధ్రువీకరణ పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు, కౌంటింగ్ ఏజెంట్ కంచన రెడ్డిశేఖర్, సుండుపల్లి తహసీల్దార్ వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుక్కే సురేష్ నాయక్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

కన్నుమూసిన వ్యక్తికి గౌరవప్రదమైన వీడ్కోలు..

ముందుకొచ్చిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



ప్రొద్దుటూరు, నవంబర్ 7, (సీమ వార్త) : అనారోగ్యంతో మృతి చెందిన రాజశేఖర్ రెడ్డికి అంతిమ సంస్కారాలు నిర్వహించేందుకు బంధువులెవరూ ముందుకు రాకపోవడంతో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు మానవత్వంతో స్పందించారు. ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది సమాచారం మేరకు ఫౌండేషన్ టౌన్ అధ్యక్షుడు సుబహాన్ ఆధ్వర్యంలో హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించి గౌరవప్రదంగా అంతిమ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, అహ్మద్ హుస్సేన్, కోశాధికారి భార్గవ సాయి, సతీష్, సుమన్, గౌస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ఆదరణకు నోచుకోని మృతులకు కూడా గౌరవప్రదమైన అంతిమ సంస్కారాలు నిర్వహించాలనే లక్ష్యంతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే ఫౌండేషన్ లక్ష్యమని పేర్కొన్నారు.

కళ్యాణదుర్గంలో నిరసనల మధ్య ఓట్ల లెక్కింపు కార్యక్రమం





కళ్యాణదుర్గం, నవంబర్ 7సీమవార్త కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఈనెల 5వ తేదీన నిర్వహించిన ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కళ్యాణదుర్గం, బ్రహ్మసముద్రం, కుందుర్పి, శెట్టూరు, కంబదూరు, బెలుగుప్ప మండలాల పరిధిలో జరిగిన ఎన్నికల పోలింగ్కు సంబంధించి కౌంటింగ్ నిర్వహించారు. భారీ పోలీసు బందోబస్తు ఏర్పాట్లతో కౌంటింగ్ నిర్వహించారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ మందుకొడిగా సాగింది. అనంతరం వివిధ మండలాలలో ప్రజలు వేసిన ఓట్ల లెక్కింపు 11 గంటల సమయానికి ప్రారంభమైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో సాయంత్రం ఏడు గంటల సమయానికి ఎంపీటీసీ అభ్యర్థుల కౌంటింగ్ పూర్తి చేసినట్లు తెలుస్తోంది. అనంతరం జడ్పిటిసి అభ్యర్థుల ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రారంభమైంది.

అగస్త్యేశ్వరుడి సన్నిధిలో ఆధ్యాత్మిక శోభ.. వైభవంగా మాస శివరాత్రి వేడుకలు



ప్రొద్దుటూరు, నవంబర్ 7, (సీమ వార్త) : మాస శివరాత్రిని పురస్కరించుకుని పట్టణంలోని శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించగా, ఉదయం 6 గంటలకు గోపూజతో పాటు గణపతి, నవగ్రహ, ఉపగ్రహ, ఉపదేవత రుద్ర హోమాలు శాస్త్రోక్తంగా చేపట్టారు. సాయంత్రం 5 గంటలకు స్వామి, అమ్మవార్ల ఆర్జిత కల్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ఈఓ కే.వీ. రమణ, చైర్మన్ వంగల నారాయణరెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో అర్చకుల బృందం పూజా కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా పూర్తి చేసింది.

3 బ్లాక్ టిడిపి ఎంపిటిసి సోమశేఖర్



సోమందేపల్లి నవంబర్ 7 సీమ వార్త సోమందేపల్లి 3వ వార్డు టీడీపీ ఎంపిటిసి అభ్యర్థి దేవాంగం రాగా సోమశేఖర్ 461 ఓట్ల మెజార్టీతో గెలుపుతో విజయం సాధించారు. తన వైసీపీ సమీప అభ్యర్థి లక్ష్మీదేవి పై ఘనవిజయం సాధించారు. సోమశేఖర్ విజయం సాధించడంతో సర్పంచ్ అభ్యర్థి సీసీ హరి, తెదేపా శ్రేణులు, పలువురు అభినందనలు తెలియజేశారు.

కౌటింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్.





ధర్మవరం రూరల్ నవంబర్ 07 సీమ వార్త : పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాల, బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎం.పి.టి.సి., జెడ్పి.టి.సి. ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ పరిశీలించారు.ఎం.పి.టి.సి., జెడ్పి.టి.సి. ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ధర్మవరంలోని బాలికల జూనియర్ కళాశాల , ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్ గారు సందర్శించి, అక్కడ చేపట్టిన భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి భద్రతా విధుల నిర్వహణపై పలు సూచనలు చేశారు. కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేలా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లో నిరంతరం నిఘా ఉంచాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.ఎస్పీ వెంట డిఎస్పి జగన్నాథ్ రాజు , సిఐలు రెడ్డప్ప, జయ నాయక్, బొజ్జప్ప సిబ్బంది ఉన్నారు.

ఎంపీపీ అభ్యర్థి దండుమమత ఈశ్వరప్రసాద్ ఘన విజయం.



పెనుకొండ నవంబర్ 7 సీమవార్త. స్థానిక సంస్థల ఎన్నికల్లో నాగలూరు ఎంపీటీసీ అభ్యర్థి (ఎంపీపీ)దండు మమత ఈశ్వరప్రసాద్ గెలుపొందారు.శనివారం జరిగిన కౌంటింగ్ లో దండు మమత ఈశ్వరప్రసాద్ తన సమీప ప్రత్యర్థి వైకాపా అభ్యర్థి అరుణబాయి పై 412ఓట్ల తో గెలుపొందారు. ఈ సందర్భంగా ఎంపీపీ దండుమమత ఈశ్వర ప్రసాద్ మాట్లడుతూ ప్రజాసేవే ముఖ్యమన్నారు. నన్ను గెలిపించిన ఓటర్లకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. ప్రజాసేకే అంకితమవుతానన్నారు.

వైఎస్సార్సీపీ అభ్యర్థిపై టీడీపీ అభ్యర్థి ఘన విజయం

235 ఓట్ల మెజారిటీతో ఎం. భాగ్యమ్మ గెలుపు



బొమ్మనహాల్, నవంబర్ 7 (సీమవార్త): కురవల్లి గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఎం. భాగ్యమ్మ వైఎస్సార్సీపీ అభ్యర్థిపై 235 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా విజయం సాధించిన ఎం. భాగ్యమ్మ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన గ్రామ ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని, గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. భాగ్యమ్మ విజయం సాధించడంతో కురవల్లి గ్రామంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు.

బీజేపీ రాజుకే పట్టం కట్టిన పోతుకుంట ప్రజలు

పోతుకుంట ఎంపీటీసీగా బిజెపి అభ్యర్థి అంగజాల రాజశేఖర్ గెలుపు



ధర్మవరం రూరల్ నవంబర్ 07 సీమ వార్త: ధర్మవరం రూరల్ పరిధిలోని పోతుకుంట గ్రామంలో ఎంపీటీసీగా బిజెపి అభ్యర్థి అంగజాల రాజశేఖర్ 316 ఓట్ల మెజారిటీతో గెలుపొందడం జరిగిందని ఎంపీడీవో వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా అంగజాల రాజశేఖర్ కు డిక్లరేషన్ పత్రాన్ని అందజేశారు. అనంతరం అంగజాల రాజశేఖర్ మాట్లాడుతూ ఎంపీటీసీగా నన్ని గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటానని పోతు గుంట గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని గ్రామంలోని రోడ్లు,డ్రైనేజీలు, మంచినీటి కులాయి సదుపాయం గ్రామంలోని మౌలిక సదుపాయాలను తీర్చిదిద్దుతానని గ్రామంలోని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు.గ్రామ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. ఓటు వేసి గెలిపించిన గ్రామ ప్రజలకు మరియు నా గెలుపుకి సహకరించిన కూటమి నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియ చేస్తున్నానని తెలిపారు.

సుగవాసి ప్రసాద్ బాబుకు ఘన సత్కారం



టి. సుండుపల్లి నవంబర్ 7 సీమ వార్త గాలివీడు జడ్పీటీసీగా ఎన్నికైన సుగవాసి ప్రసాద్ బాబును టీడీపీ బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు (గుట్ట బాబు) శనివారం రాయచోటి టీడీపీ కార్యాలయంలో శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసాద్ బాబుకు అభినందనలు తెలిపి గాలివీడు మండల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గోళ్ల కృష్ణమనాయుడు, రేవూరి రవికుమార్, సోమల్రాజు మహేశ్వర రాజు, ముద్దుశెట్టి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

15,911 ఓట్ల మెజారిటీతో జనసేన జడ్పీటీసీ అభ్యర్థి విజయం



టి. సుండుపల్లి నవంబర్ 7సీమ వార్త సుండుపల్లి మండల జడ్పీటీసీ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థి 15,911 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. ప్రత్యర్థి అభ్యర్థులపై స్పష్టమైన ఆధిక్యం సాధించి వియకేతనం ఎగురవేశారు. ఈ విజయంతో జనసేన పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. కూటమి నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకుంటూ విజయం సాధించిన అభ్యర్థికి అభినందనలు తెలిపారు.

సుండుపల్లి టీడీపీ నాలుగు ఎంపీటీసీ స్థానాలు విజయం

రెండు స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థుల విజయం













టి. సుండుపల్లి నవంబర్ 7 సీమ వార్త సుండుపల్లి మండల పరిధిలో నిర్వహించిన ఎంపీటీసీ ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం పార్టీ ఆధిక్యం సాధించింది. ఎన్నికలు జరిగిన ఆరు స్థానాల్లో నాలుగు స్థానాలను టీడీపీ అభ్యర్థులు కైవసం చేసుకోగా, రెండు స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. మాచిరెడ్డిపల్లె ఎంపీటీసీ స్థానంలో టీడీపీ అభ్యర్థి కంబాల సుధాకర్ 675 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. బాగంపల్లిలో టీడీపీ అభ్యర్థి 130 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ముడుంపాడు ఎంపీటీసీ స్థానంలో టీడీపీ అభ్యర్థి బుక్కే సురేష్ నాయక్ 1,966 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. పెద్దినేని కాలువలో టీడీపీ అభ్యర్థి చంద్రగిరి మారుతి కుమార్ 2,038 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. తిమ్మసముద్రం ఎంపీటీసీ స్థానంలో స్వతంత్ర అభ్యర్థి శివకుమార్ నాయుడు (ఏసీ గుర్తు) 708 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. రాయవరం ఎంపీటీసీ స్థానంలో స్వతంత్ర అభ్యర్థి సంబెట సంధ్యారాణి (బుట్ట గుర్తు) 313 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఇదిలా ఉండగా, సుండుపల్లి మండలంలో ఐదు ఎంపీటీసీ స్థానాలు టీడీపీకి ఏకగ్రీవం కాగా, ఎన్నికలు జరిగిన ఆరు స్థానాల్లో నాలుగు టీడీపీ, రెండు స్వతంత్ర అభ్యర్థుల ఖాతాలో చేరాయి. దీంతో మండలంలో టీడీపీ తన ఆధిపత్యాన్ని చాటుకుంది.

నేత్ర దానంతో రెండు కుటుంబాల్లో వెలుగులు నింపిన నేత్ర దాత మర్రి స్వామి





ధర్మవరం రూరల్ నవంబర్ 07 సీమ వార్త : నేత్రదానముతో రెండు కుటుంబాలు దీపావళి వెలుగులు చూపించిన నేత్రదాత మర్రి స్వామిగా చరిత్రలో మిగిలిపోయారు. ధర్మవరం సాలెవీధి కి చెందిన కీ శే పాకం మర్రిస్వామి గారు (78 సం) శనివారం గుండెపోటు తో మరణించగా విశ్వదీప సేవా సంఘం సభ్యులు వారి కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించినవెంటనే నేత్రధానం కి ఒప్పుకోవడం తో జిల్లా అందత్వ నివారణ సంస్థ అనంతపురం రెడ్ క్రాస్ సొసైటీ డివై కుల్లాయప్ప కంటి రెట్రావైల్ సెంటర్ సహకారం తో టెక్నీషన్ జి రాఘవేంద్ర కంటి కార్నియా సేకరించడం జరిగింది . నేత్రదానానికి సహకరించిన దాత భార్య మహేశ్వరమ్మ కుమారుడు రామాంజనేయులు కోడలు జస్వంత మనవుడు ప్రణయ్ రాజ్, జస్వంత్ గారికి సేవా సంఘం వారు కృతజ్ఞతలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ఫౌండర్ కోళ్ళమొరం చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షులు గాజుల సురేష్ ఉపాధ్యక్షులు టి చంద్రశేఖర్ రెడ్డి .సెక్రటరీ జూజారు రఘు, ప్రభాకర్ రెడ్డి విశ్వదీప సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు. నేత్రదానం చేయువారు 9392323605, 9666629841 9059017583,8247724335 9492323912,9703126122 సెల్ నెంబర్లకు సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేశారు.

కార్తీక మాస భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యం

ఆలయాల వద్ద నెల రోజుల పాటు పారిశుధ్య పనులు.. సిబ్బందికి కమిషనర్ ఆదేశాలు



ప్రొద్దుటూరు, నవంబర్ 7,(సీమ వార్త) : కార్తీక మాసాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణంలోని దేవాలయాల వద్ద ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టేందుకు ప్రొద్దుటూరు పురపాలక సంఘం కార్యాచరణ రూపొందించింది. నవంబర్ 10 నుంచి నెల రోజుల పాటు అన్ని దేవాలయాలు, వాటి పరిసర ప్రాంతాల్లో ప్రతిరోజూ పరిశుభ్రత పనులు నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. కార్తీక మాసంలో ఆలయాలకు భక్తుల రాక పెరిగే అవకాశం ఉన్నందున పరిసర ప్రాంతాల్లో చెత్త పేరుకుపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయ ప్రాంగణాలు, రహదారులు, మురుగు కాలువలను నిరంతరం శుభ్రం చేయడంతో పాటు చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని స్పష్టం చేశారు. మున్సిపల్ ఆరోగ్యాధికారి పర్యవేక్షణలో ప్రత్యేక పారిశుధ్య ప్రణాళికను అమలు చేయాలని, పారిశుధ్య కార్మికులకు రోజువారీ పనులను కేటాయించి వాటి అమలును పరిశీలించాలని ఆదేశించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ నెల రోజుల పాటు పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా చూడాలన్నారు. దేవాలయాలను సందర్శించే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన ఆధ్యాత్మిక వాతావరణం కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని కమిషనర్ తెలిపారు.

1వ బ్లాక్ ఎంపీటీసీగా సాయి లీల

సోమందేపల్లి నవంబర్ 7 సీమ వార్త సోమందేపల్లి మండల కేంద్రంలోని 1వ బ్లాక్ తెదేపా ఎంపీటీసీ అభ్యర్థి సాయి లీల 170 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తన సమీప వైసీపీ అభ్యర్థి డీసీ రోజా పై ఘనవిజయం సాధించారు. విజయం సాయి లీలను వరించడంతో తెదేపా సర్పంచ్ అభ్యర్థి సీసీ హరి, తెదేపా నాయకులు అభినందనలు తెలియజేశారు.

తాళ్లమాపురంలో స్వతంత్ర అభ్యర్థి సత్తా.. ఎంపీటీసీగా సిగినేని సుబ్బమ్మ ఎన్నికలి

జనసేన అభ్యర్థిపై 373 ఓట్ల మెజారిటీతో ఘన విజయంలి



ప్రొద్దుటూరు, నవంబర్ 7, (సీమ వార్త) : ప్రొద్దుటూరు మండలం తాళ్లమాపురం ఎంపీటీసీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి సిగినేని సుబ్బమ్మ విజయం సాధించారు. జనసేన తరఫున పోటీ చేసిన వీరం మౌనికపై 373 ఓట్ల మెజారిటీతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించారు. తాళ్లమాపురం ఎంపీటీసీ స్థానానికి జరిగిన ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా సిగినేని సుబ్బమ్మ, జనసేన అభ్యర్థిగా వీరం మౌనిక పోటీపడ్డారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా నిర్వహించిన ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాలను అధికారులు వెల్లడించారు. ఇందులో సిగినేని సుబ్బమ్మ తన ప్రత్యర్థిపై 373 ఓట్ల ఆధిక్యాన్ని సాధించి విజయాన్ని నమోదు చేసుకున్నారు. ఎన్నికల అధికారులు ఫలితాన్ని ధ్రువీకరించి సిగినేని సుబ్బమ్మను విజేతగా ప్రకటించారు. రాజకీయ పార్టీల అభ్యర్థులతో పోటీపడి స్వతంత్ర అభ్యర్థిగా ఎంపీటీసీ స్థానాన్ని దక్కించుకోవడం ఈ ఎన్నికల్లో ప్రత్యేకతగా నిలిచింది. ఫలితాల ప్రకటనతో తాళ్లమాపురం ఎంపీటీసీ ఎన్నికల ఉత్కంఠకు తెరపడింది.

గాండ్లపెంటలో తెదేపా నాలుగు ఎంపీటీసీ స్థానాలు, వైయస్సార్సీపి మూడు ఎంపీటీసీ స్థానాలు కైవసం...

గాండ్లపెంట నవంబర్ 7 సీమ వార్త.... గాండ్లపెంట మండల పరిషత్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఆధిక్యం సాధించింది. మండల పరిధిలోని మొత్తం ఏడు ఎంపీటీసీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో టీడీపీ నాలుగు స్థానాలను కైవసం చేసుకోగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మూడు స్థానాల్లో విజయం సాధించింది. దీంతో మండల పరిషత్ అధ్యక్ష (ఎంపీపీ) పీఠాన్ని దక్కించుకునేందుకు టీడీపీకి మార్గం సుగమమైంది. నాలుగు ఎంపీటీసీ స్థానాల్లో విజయం సాధించడంతో టీడీపీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు చేసిన కృషి ఫలించిందని పార్టీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు మూడు స్థానాల్లో విజయం సాధించిన వైసీపీ తన ఉనికిని చాటుకుంది. మెజారిటీ స్థానాలను సాధించిన టీడీపీ మండల పరిషత్ పగ్గాలు చేపట్టే దిశగా అడుగులు వేస్తుండటంతో మండల రాజకీయాల్లో ఆసక్తి నెలకొంది.

దీపావళి వేడుకల్లో అప్రమత్తతే ముఖ్యం:

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



కడప, నవంబర్ 7, (సీమ వార్త) : దీపావళి పండుగను ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా, సురక్షిత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. పండుగను పురస్కరించుకుని జిల్లా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి దీపావళి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఇంటా వెలిగించే దీపాలు ఆశలకు, శుభానికి సంకేతాలని, ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. జీవితంలో ఎదురయ్యే కష్టాలను ధైర్యంగా అధిగమించి, పట్టుదలతో లక్ష్యాలను చేరుకోవాలనే సందేశాన్ని దీపావళి అందిస్తుందని తెలిపారు. పండుగ వేడుకల సందర్భంగా దీపాలు, బాణసంచా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చిన్నారులు పెద్దల పర్యవేక్షణలోనే టపాసులు కాల్చాలని, యువత అత్యుత్సాహానికి దూరంగా ఉండాలని కోరారు. ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పండుగ సంబరాలు విషాదానికి దారితీయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.

అక్కంపల్లిలో వైద్య శిబిరం



టి సుండుపల్లె నవంబర్ 07సీమ వార్త మండల పరిధిలోని అక్కంపల్లిలో జ్వరాల నేపథ్యంలో డాక్టర్ దిలీప్ వైద్య శిబిరం ఏర్పాటు చేసి బాధితులకు చికిత్స అందించారు. ఇంటింటి సర్వే నిర్వహించి రక్త నమూనాలు సేకరించారు. జ్వరాల నివారణకు పరిసరాల పరిశుభ్రత, దోమతెరల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ రామకృష్ణ యాదవ్, సూపర్‌వైజర్ సదాశివారెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు రామయ్య, అంజనమ్మ, నీలిమ, ఆశా కార్యకర్త సుహాసిని పాల్గొన్నారు.

మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ పోలీసులతో వాగ్వివాదం



ధర్మవరం నవంబర్ 07 సీమ వార్త : పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఎంపీటీసీ ఎన్నికల విషయంలో అన్యాయం జరిగిందని తెలుపుతూ పోలీసులతో వాగ్వివాదం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నె కొత్తపల్లి 1 ఎంపీటీసీ వైఎస్ఆర్సిపి అభ్యర్థి శ్రీనివాసరెడ్డి విజయం ఉందని కానీ టిడిపి గెలిచిందంటూ అధికార ప్రకటన ఇవ్వడం దారుణమని వారు మండిపడ్డారు. కచ్చితంగా అధికారులు రీకౌంటింగ్ నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. అభ్యర్థిని బయటకు గెంటేసిన పోలీసులు ఎలా చేస్తారని వారు ప్రశ్నించారు. గెలిచి ..ఓడిన ఓడిన వారిని గెలిపిస్తారా? ఇదేనా ప్రజాస్వామ్యం అంటూ అధికారులపై మండిపడ్డారు. న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు.

ఘనంగా జరిగిన జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం..

ఐఎంఏ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ సంకారపు నరసింహులు.



ధర్మవరం నవంబర్ 07 సీమ వార్త : పట్టణములో ఘనంగా జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం ఐఎంఏ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ శంకరప్ప నరసింహులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రజలకు పలు విషయాలను వెల్లడిస్తూ నోబెల్ బహుమతి గ్రహీత మేరీ క్యూరీ రేడియో ధార్మిక శక్తికి చేసిన కృషికి గుర్తింపుగా ఆమె జయంతిని జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు. క్యాన్సర్ ను ముందుగానే గుర్తించి చికిత్స పొందుట, నివారణను గురించి ప్రజలకు అవగాహన కల్పించే ఎంతో ఉపయోగ ఉంటుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ మరణాలు అధికంగా జరుగుతున్నాయని దీనికి ముఖ్య కారణం వ్యాధిని ముందుగా గుర్తించి చికిత్స పొందకపోవడమేనని తెలిపారు. ప్రజలు కూడా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించుకోవాలని తెలిపారు. పురుషులకు నోరు, గొంతు, ఊపిరితిత్తులు వద్ద క్యాన్సర్ వస్తుందని, అదే మహిళలకైతే రొమ్ము గర్భాశయం ముఖద్వారా క్యాన్సర్ వస్తుందని తెలిపారు. పురుషులు పొగాకు నమలుట, బీడీ, సిగరెట్ తాగుట ముఖ్య కారణమైతే స్త్రీలలో సంతానానికి సంబంధించిన సమస్యలు ముఖ్యమైనవి అని తెలిపారు.

వివిధ పనుల పురోగతిని పరిశీలించిన కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న.





పావగడ: నవంబర్ 07 సీమవార్త. పావగడ: కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి వి. సోమన్న శనివారం పావగడ తాలూకాలో వివిధ రైల్వే పనుల పురోగతిని పరిశీలించారు. ముందుగా పావగడలో పూర్తయిన రైల్వే స్టేషన్‌ను పరిశీలించారు. అనంతరం రాజవంతి వద్ద గూడ్స్ రైల్వే స్టేషన్, మడకశిర రైల్వే స్టేషన్‌తో పాటు బ్రిడ్జి పనులను పరిశీలించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, రైల్వే స్టేషన్లలో ప్రయాణికులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నాయకులు శివప్రసాద్, జి.టి. గిరీశ్, పురుషోత్తం రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప, ఆర్.సి. అంజనప్ప, తిమ్మారెడ్డి, సోగడు వెంకటేశ్, బలరామరెడ్డి, సూర్యనారాయణ, బ్యాడనూరు శివు తదితర నాయకులు హాజరయ్యారు.

నూతన భవన నిర్మాణానికి కొమెర హరినాథ్

రూ.20 వేల విరాళం



పులివెందుల నవంబర్ 7 (సీమ వార్త):పులివెందుల పట్టణంలో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు స్నేహిత అమృత హస్తం సేవాసమితి చేపట్టిన నూతన భవన నిర్మాణానికి దాతల నుంచి సహకారం అందుతోంది. ఇందులో భాగంగా పులివెందుల పట్టణం కడప రోడ్డులోని హనుమాన్ నగర్‌కు చెందిన వ్యాపారవేత్త కొమెర హరినాథ్ శనివారం రూ.20,000 (ఇరవై వేల రూపాయలు) విరాళంగా అందజేశారు. సేవాసమితి ఆధ్వర్యంలో జగనన్న కాలనీ కి వెళ్లే 100 అడుగుల రోడ్ మార్గంలో నిర్మిస్తున్న నూతన భవనం భవిష్యత్తులో అనేక సామాజిక సేవా కార్యక్రమాలకు కేంద్రంగా నిలవనుంది. ఈ భవనం ద్వారా ఉచిత విద్యా కార్యక్రమాలు, నేత్రదాన అవగాహనా కార్యక్రమాలు, నేత్రదాన సేకరణ కేంద్రం, నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ, మహిళలకు, యువత కు స్వయం ఉపాధి శిక్షణ వంటి పలు సేవా కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఈ సందర్భంగా సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ.. సమాజ సేవే లక్ష్యంగా సేవాసమితి చేపట్టిన నూతన భవన నిర్మాణానికి కొమెర హరినాథ్ అందించిన రూ.20 వేల ఆర్థిక సహాయం ఎంతో విలువైనదని తెలిపారు. సేవా కార్యక్రమాల కోసం ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందిస్తున్న దాతలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల నిర్వహణకు సొంత భవనం ఎంతో అవసరమని, ఈ నిర్మాణం పూర్తయితే మరిన్ని సేవా కార్యక్రమాలను నిరంతరాయంగా ప్రజలకు చేరువ చేయడానికి అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. దాతలు, సేవాభిమానులు తమకు తోచిన విధంగా సహకరించి ఈ బృహత్తర సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని రాజు విజ్ఞప్తి చేశారు. సేవా సంకల్పంతో ముందుకు సాగుతున్న స్నేహిత అమృత హస్తం సేవాసమితికి కొమెర హరినాథ్ అందించిన విరాళం మరింత ప్రోత్సాహాన్ని అందించనుంది.

మల్లాపల్లిలో టిడిపి జెండా ఎగరేసిన భారతి.

.... ఇది ప్రజా విజయం అన్న... టిడిపి నేత పెయ్యాల వెంకటరెడ్డి.





గోరంట్ల నవంబర్ 07 సీమ వార్త రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా జరిగిన జెడ్పి టిసి ఎంపీటిసి ఎన్నికల్లో గోరంట్ల మండలం మల్లాపల్లి తెలుగుదేశం పార్టీ కూటమిల పార్టీల అభ్యర్థి దేవరపల్లి భారతి వెంకటరెడ్డి ఘన విజయం సాధించారు ప్రత్యేర్తి వైకాపా అభ్యర్థి కంసాల లక్ష్మీదేవమ్మపై మెజార్టీ 970 ఓట్లుతో ఘన విజయం సాధించారు భారతి విజయం స్థానిక తెలుగుదేశం నాయకులు మహమ్మద్ గంగిరెడ్డి రామాంజినేయులు రెడ్డి వెంకటరెడ్డి ఫీరోజ్ గంగిరెడ్డి అమ్మి బాయి తదితరులు భారతి గెలుపు కోసం కృషి చేశారు ఈ సందర్భంగా ఎంపీటిసిగా గెలుపొందిన భారతి వెంకటరెడ్డి మాట్లాడుతూ తనకు మల్లాపల్లి ఎంపీటిసి అభ్యర్థిగా అవకాశం కల్పించిన రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే ఎంపీటిసిగా అఖండ మెజార్టీతో గెలిపించిన మల్లాపల్లి పంచాయతీ ప్రజలకు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులకు కార్యకర్తలు నూతన ఎంపీటిసి సభ్యురాలు భారతి వెంకటరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు

గర్భిణులకు వైద్య పరీక్షలు.. పౌష్టికాహారంపై అవగాహన



బొమ్మనహాల్, నవంబర్ 7 (సీమవార్త): బొమ్మనహాల్ మండల పరిధిలోని ఉంతకల్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో నిర్వహించిన సంచార వైద్య శిబిరంలో డాక్టర్ చల్లా శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో గర్భిణులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు హిమోగ్లోబిన్, బీపీ, షుగర్ పరీక్షలు చేసి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా డాక్టర్ చల్లా శ్రీలక్ష్మి మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు ప్రతి నెలా తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు చేయించుకోవడం ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని సురక్షితంగా కాపాడుకోవచ్చని తెలిపారు.అలాగే బిడ్డ పుట్టిన వెంటనే బీసీజీ, పోలియో తదితర టీకాలను నిర్ణీత సమయంలో వేయించాలని, కామెర్లు వంటి సమస్యల నివారణకు అవసరమైన వైద్య సంరక్షణ అందిస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ చిలకమ్మ, హెచ్ఎస్ రుక్మిణి, ఎంఎల్‌హెచ్‌పీ అఖిల, ఆరోగ్య కార్యకర్తలు షర్మస్బీ, గోవర్ధన్, 104 సిబ్బంది ఫకృద్దీన్, నగేష్, ఆశ కార్యకర్తలు లక్ష్మీదేవి, శాంతి, వన్నూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

1వ బ్లాక్ ఎంపీటీసీగా సాయి లీల



సోమందేపల్లి నవంబర్ 7 సీమ వార్త సోమందేపల్లి మండల కేంద్రంలోని 1వ బ్లాక్ తెదేపా ఎంపీటీసీ అభ్యర్థి సాయి లీల 170 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తన సమీప వైసీపీ అభ్యర్థి డీసీ రోజా పై ఘనవిజయం సాధించారు. విజయం సాయి లీలను వరించడంతో తెదేపా సర్పంచ్ అభ్యర్థి సీసీ హరి అభినందనలు తెలియజేశారు.

2 వ బ్లాక్ టిడిపి ఎంపిటిసి రమ్యశ్రీ



సోమందేపల్లి నవంబర్ 7 సీమ వార్త సోమందేపల్లి 2 వ వార్డు టీడీపీ ఎంపిటిసి అభ్యర్థి రమ్యశ్రీ 592 ఓట్ల మెజార్టీతో గెలుపుతో విజయం సాధించారు. తన వైసీపీ సమీప అభ్యర్థి నాగరత్నమ్మ పై ఘనవిజయం సాధించారు. ఈ విజయం సాధించడంతో తెదేపా శ్రేణులు, పలువురు అభినందనలు తెలియజేశారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు..



హిందూపురం: నవంబర్ 7 సీమ వార్త ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అడిషనల్ ఎస్పీ అంకిత సురానా అన్నారు. పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద పోలీసులు బందోబస్తును శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీతో శాంతిభద్రతల అంశంపై చర్చించి, బందోబస్తుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఫలితాల ప్రక్రియ ముగిసేవరకు అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని పోలీసు అధికారులకు సూచించారు. తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లా అడిషనల్ ఎస్పీ అంకిత సురానా మీడియాతో మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రం వద్ద ఒక డీఎస్పీ, నలుగురు సీఐలు, 8 మంది ఎస్ఐలు, 100 మంది సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామన్నారు. ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరుగుతోందని. ప్రత్యేక కంట్రోల్ రూమ్తో పాటు డ్రోన్ కెమెరాల ద్వారా నిత్యం పర్యవేక్షణ చేస్తున్నామని చెప్పారు. ఎవరూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించరాదని, ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏఎస్పీ వెంట డీఎస్పీ రవిబాబు, సీఐలు ఆంజనేయులు, జనార్ధన్, ప్రసాద్ బాబు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

యాడికిలో పలు వీధులలో పోలీసు బృందం పర్యటన

అవాంఛనీయ సంఘటనలు జరగకుండా

పోలీసులు ప్రజలకు హెచ్చరికతో కూడిన సూచనలు



యాడికి నవంబర్ 7 (సీమ వార్త) సీఐ ఆర్. శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఎస్సై ఎం గోపాల్. తన సిబ్బందితో కలిసి యాడికి పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. యాడికి బస్టాండ్, వారపు సంత, కుంట ప్రాంతాలతో పాటు పట్టణంలోని పలుచోట్ల పర్యటించి ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలు చోటుచేసుకోకుండా ప్రజలు ప్రశాంతంగా ఉండాలని సూచించారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరికైనా ఎక్కడైనా సమస్య వస్తే వెంటనే పోలీస్ స్టేషన్ సంప్రదించాలని ప్రజలు పోలీసులకు సహకరించి యాడికిలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా చూడాలని ఎస్సై గోపాల్ కోరారు.

కోటపల్లి ఎంపిటిసి టీడీపీ అభ్యర్థి కొర్ర మల్లీశ్వరి భారీ మెజార్టీతో ఘన విజయం.....

నా విజయానికి కృషి చేసిన టీడీపీ కుటుంబ సభ్యులకు పేరు పేరున ధన్యవాదములు.....





తనకల్లు, నవంబర్ 7 సీమ వార్త న్యూస్..తనకల్లు మండలంలో స్థానిక సంస్థ ల ఎన్నికలలో టిడిపి జెండా రేప రేప లాడింది. 14 ఎంపిటిసి, ఒక జడ్పీటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహించగా టీడీపీ పార్టీ చాలా స్థానాలు కైవసం చేసుకొంది. అందులో భాగంగా కోటపల్లి ఎంపిటిసి టీడీపీ అభ్యర్థి కొర్ర మల్లీశ్వరి అఖండ మెజార్టీతో 456 ఓట్లు మెజార్టీతో వైసిపి అభ్యర్థి కొర్ర వెంకట రమణ నాయక్ పై విజయం సాధించారు. కోటపల్లి పంచాయతీ ఎప్పుడు ఎన్నికలు నిర్వహించిన టీడీపీ కి అనుకూలంగా కాకుండా ఇతర పార్టీలకు మెజార్టీ ఉండేది అయితే ఈ సారి వైసిపీ కంచు కోటను బద్దలు కొట్టి భారీ మెజార్టీ టీడీపీ అభ్యర్థి కి రావడం చాలా ఆనందంగా ఉందని ఇంతటి సువర్ణ అవకాశం కల్పించిన కోటపల్లి ఓటర మహాయిలకు, టీడీపీ కుటుంబ సభ్యులకు, కూటమి నాయకులకు, టిడిపి కార్యకర్తలకు, పేరు, పేరున ధన్యవాదములు తెలియజేసారు కొర్ర మలేశ్వరి భర్త కొర్ర నాగభూషణ నాయక్ ఈ భారీ మెజార్టీ రావడానికి కృషి చేసిన టీడీపీ సీనియర్ నాయకులు బాగేపల్లి చలపతి, వెంకటమల్లు నాయుడు,రామలింగ రాజు, టీడీపీ యువకిరణం, తెలుగు తేజం సంఘసంస్కర్త బాగేపల్లి అశోక్,ఆనంద రెడ్డి, జిల్లా రవి, వినోద్, సోము, శేఖర్, చంద్ర నాగముని,భాస్కర్, హరి, నాగరాజు, గజేంద్ర, మనోహర్,నాగమళ్లప్ప, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పంటల పరిరక్షణకు సాగునీటి చర్యలు..

గండికోట నుంచి నీటి విడుదలకు ఎమ్మెల్యే విజ్ఞప్తి



ప్రొద్దుటూరు, నవంబర్ 7, (సీమ వార్త) : మైలవరం ఆయకట్టు పరిధిలోని రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి చర్యలు చేపట్టారు. మైలవరం రిజర్వాయర్‌ను సందర్శించి నార్త్ కెనాల్ ద్వారా 50 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయించారు. రాబోయే పది రోజులపాటు పంటలకు నీటి కొరత లేకుండా గండికోట జలాశయం నుంచి మైలవరం రిజర్వాయర్‌కు 200 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను కోరారు. ఆయకట్టు పరిధిలో సాగు చేసిన పంటలకు కీలక సమయంలో నీటి అవసరం ఉంటుందని, సరైన సమయంలో సాగునీరు అందకపోతే రైతులు నష్టపోయే అవకాశం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అందుబాటులో ఉన్న నీటిని కాలువల ద్వారా విడుదల చేయాలని అధికారులకు సూచించారు. మైలవరం నార్త్ కెనాల్‌కు 50 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో పాటు, గండికోట నుంచి అదనపు నీటిని మైలవరం జలాశయానికి తరలించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పది రోజుల పాటు సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆయకట్టు రైతుల పంటలు ఎండిపోకుండా తగిన ప్రణాళికతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మైలవరం ఈఈ రంగన్న, డీఈఈ మద్దిలేటి, కేఎస్ కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ద్వార్శల గురివిరెడ్డి, టీడీపీ రాజుపాలెం మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, చౌటపల్లె లక్ష్మిరెడ్డి, నరసింహారెడ్డి, కృష్ణారెడ్డి, వీరుడు తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లి ఎంపిటిసి టీడీపీ అభ్యర్థి కొర్ర మల్లీశ్వరి భారీ మెజార్టీతో ఘన విజయం.....

నా విజయానికి కృషి చేసిన టీడీపీ కుటుంబ సభ్యులకు పేరు పేరున ధన్యవాదములు.....

తనకల్లు, నవంబర్ 7 సీమ వార్త న్యూస్.. తనకల్లు మండలంలో స్థానిక సంస్థ ల ఎన్నికలలో టిడిపి జెండా రేప రేప లాడింది. 14 ఎంపిటిసి, ఒక జడ్పీటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహించగా టీడీపీ పార్టీ చాలా స్థానాలు కైవసం చేసుకొంది. అందులో భాగంగా కోటపల్లి ఎంపిటిసి టీడీపీ అభ్యర్థి కొర్ర మల్లీశ్వరి అఖండ మెజార్టీతో 456 ఓట్లు మెజార్టీతో వైసిపి అభ్యర్థి కొర్ర వెంకట రమణ నాయక్ పై విజయం సాధించారు. కోటపల్లి పంచాయతీ ఎప్పుడు ఎన్నికలు నిర్వహించిన టీడీపీ కి అనుకూలంగా కాకుండా ఇతర పార్టీలకు మెజార్టీ ఉండేది అయితే ఈ సారి వైసిపీ కంచు కోటను బద్దలు కొట్టి భారీ మెజార్టీ టీడీపీ అభ్యర్థి కి రావడం చాలా ఆనందంగా ఉందని ఇంతటి సువర్ణ అవకాశం కల్పించిన కోటపల్లి ఓటర మహాయిలకు, టీడీపీ కుటుంబ సభ్యులకు, కూటమి నాయకులకు, టిడిపి కార్యకర్తలకు, పేరు, పేరున ధన్యవాదములు తెలియజేసారు కొర్ర మలేశ్వరి భర్త కొర్ర నాగభూషణ నాయక్ ఈ భారీ మెజార్టీ రావడానికి కృషి చేసిన టీడీపీ సీనియర్ నాయకులు బాగేపల్లి చలపతి, వెంకటమల్లు నాయుడు,రామలింగ రాజు, టీడీపీ యువకిరణం, తెలుగు తేజం సంఘసంస్కర్త బాగేపల్లి అశోక్,ఆనంద రెడ్డి, జిల్లా రవి, వినోద్, సోము, శేఖర్, చంద్ర నాగముని,భాస్కర్, హరి, నాగరాజు, గజేంద్ర, మనోహర్,నాగమళ్లప్ప, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో టీడీపీ అభ్యర్థి కొత్తపల్లి బాబురావు ఘన విజయం

బొమ్మనహాల్, నవంబర్ 7 (సీమవార్త): బొమ్మనహాల్ మండల కేంద్రం ఎంపీటీసీ స్థానంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కొత్తపల్లి బాబురావు భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థిపై 1,747 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.ఈ సందర్భంగా కొత్తపల్లి బాబురావు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం రెండున్నరేళ్ల పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల ఆదరణ పొందాయని తెలిపారు. అలాగే రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు చేసిన అభివృద్ధి పనులు, ప్రజల్లోకి వెళ్లి నిర్వహించిన ప్రచారం తమ విజయానికి దోహదపడ్డాయని పేర్కొన్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో తమకు ఈ విజయాన్ని అందించారని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి తిమ్మరాజు, కొత్తపల్లి మల్లికార్జున, కొత్తపల్లి శ్రీనివాసులు, పి. అనిల్, పి. మోహన్ బాబు, పి. నాగరాజు, కె. కిష్టప్ప, రఘు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాల్ మండలంలో 16 ఎంపీటీసీ స్థానాలకు 15 స్థానాల్లో కూటమి విజయం

ఒక్క స్థానంతో సరిపెట్టుకున్న వైఎస్సార్‌సీపీ

కూటమి శ్రేణుల్లో దీపావళి సంబరాలు ప్రజలు తీర్పుతో టిడిపి కూటమికి సంపూర్ణ విజయం

బొమ్మనహాల్, నవంబర్ 7 (సీమవార్త): బొమ్మనహాల్ మండలంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి అభ్యర్థులు 16 ఎంపీటీసీ స్థానాలకు గాను 15 స్థానాల్లో విజయం సాధించారు. కొలగానహళ్లి ఎంపీటీసీ స్థానంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మాలతి విజయం సాధించగా, మిగిలిన 15 స్థానాలను కూటమి అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. దీంతో మండలంలో కూటమి శ్రేణుల్లో పండుగ వాతావరణం నెలకొంది. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విజయోత్సవాలు జరుపుకున్నారు. ఈ విజయాన్ని కూటమి ప్రభుత్వానికి ప్రజలు అందించిన దీపావళి కానుకగా నాయకులు అభివర్ణించారు. గత రెండున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు మద్దతుగా నిలిచారని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలు విశ్వసించి కూటమి అభ్యర్థులకు విజయాన్ని అందించారని తెలిపారు. తమపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్క ఓటరుకు కూటమి నాయకులు, విజేతలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

విజయం సాధించిన కూటమి 15 మంది ఎంపీటీసీలు వీరే..

1. నేమకల్లు -- కే. గంగమ్మ 2. బొమ్మనహాల్ -- కొత్తపల్లి బాబురావు 3. కురువల్లి -- ఎం. భాగ్యమ్మ 4. బలనగుడం -- ఎస్. ధర్మాన గౌడ్ 5. గోవిందవాడ-1 -- పి. సోమనాథ్ గౌడ్ 6. గోవిందవాడ-2 -- లలిత 7. బండూరు -- టీ. ప్రవల్లిక 8. దర్గా వన్నూరు -- వి.కే. దినేష్ 9. దర్గా వన్నూరు -- హెచ్. ఆనంద్ 10. ఉప్పరహాల్ -- బి. గోవిందమ్మ 11. శ్రీధరఘట్ట -- హెచ్.జి. సరోజమ్మ 12. ఉద్దేహాల్ -- జి. రజినీ కుమారి 13. ఉంతకల్ -- దిలీప్ 14. లింగదహాల్ -- జి. తిప్పేస్వామి 15. సింగహణహళ్లి -- బి. శశికళ

కొలగానహళ్లిలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మాలతి విజయం

మండలంలోని కొలగానహళ్లి ఎంపీటీసీ స్థానంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మాలతి విజయం సాధించారు. దీంతో మొత్తం 16 ఎంపీటీసీ స్థానాల్లో 15 స్థానాలు కూటమికి, ఒక స్థానం వైఎస్సార్‌సీపీకి దక్కింది.

కాలువ శ్రీనివాసులు నాయకత్వంలో విజయం సాధించాం

రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు నాయకత్వంలో బొమ్మనహాల్ మండలంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయడం ఈ విజయానికి దోహదపడిందని కూటమి నాయకులు పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజలతో మమేకమై ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లామని తెలిపారు. ఈ సందర్భంగా కూటమి తరపున విజయం సాధించిన 15 మంది ఎంపీటీసీలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌లకు ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. తమపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని, గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

కార్యకర్తల్లో ఉత్సాహం.. నాయకుల అభినందనలు

ఎన్నికల ఫలితాల అనంతరం కూటమి నాయకులు, కార్యకర్తలు విజేతలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి తిమ్మరాజు, పి. అనిల్, పి. మోహన్ బాబు, కొత్తపల్లి మల్లికార్జున, మండల కన్వీనర్ కే. మల్లన్న, పి. నాగరాజు, పి. కిష్టప్ప, కొత్తపల్లి మహేంద్ర, రఘు, పి. రమేష్, పి. వెంకటేశులు తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, గ్రామ ప్రజలు సంబరాలు చేసుకున్నారు.

విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియలపై అవగాహన.



పెనుకొండ నవంబర్ 7 సీమవార్త. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో శనివారం విద్యార్థిని విద్యార్థులకు ఓటర్ల జాబితా యొక్క ప్రాధాన్యత, ఎన్నికల ప్రాధాన్యత -- అంశాలపై వ్యాసరచన పోటీలను, అలాగే ఓటర్ల జాబితా తయారీ, ఈవిఎం మరియు వి వి ప్యాట్, ఎన్నికల ప్రక్రియ మరియు కౌంటింగ్ ప్రక్రియ వంటి అంశాలపై క్విజ్ పోటీలను నిర్వహించారు.వ్యాసరచన పోటీలలో ఎస్ మహమ్మద్ వసీం సెకండియర్ ఎంపీసీ అలాగే డి మౌనిక ఫస్ట్ ఇయర్ ఎంపీసీ విద్యార్థులను విజేతలుగా ప్రకటించడం జరిగింది. అలాగే క్విజ్ పోటీలో బి.కే అఖిల్ తేజ్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ అలాగే ఎస్ వసీం సెకండ్ ఎంపీసీ లను విజేతలుగా ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ గురించి యువతి యువకులు అవగాహన కలిగి, ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా యువతీ యువకులను ప్రోత్సహించే ఉద్దేశంతో భారత ఎన్నికల సంఘం ఈ కార్యక్రమాలను చేపట్టడం సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రామచంద్రయ్య, శివన్న, హఫీజ్, జనార్ధన్ పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఓట్ల కౌంటింగ్.



హిందూపురం: నవంబర్ 7 సీమ వార్త. ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించాలని ఎన్నికల అధికారులను జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశించారు.హిందూపురం నియోజకవర్గ జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో భాగంగా శనివారం పట్టణంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ను, కౌంటింగ్ జరుపుతున్న గదులను పరిశీలించి, కౌంటింగ్ ప్రక్రియపై వివరాలను స్థానిక ఎన్నికల అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 32 జెడ్పీటీసీ, 397 ఎంపీటీసీ స్థానాలకు ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడం జరిగిందని, అదే రీతిలో కౌంటింగ్ ప్రక్రియను జరుపుతున్నట్లు తెలిపారు. పోలీసుల కట్టుదిట్టమైన భద్రత నడుమ కౌంటింగ్ పారదర్శకంగా సాగిందని తెలిపారు. ప్రతి ఒక్క కౌంటింగ్ కేంద్రంలోనూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్లు వెంకటేశు, సౌజన్యలక్ష్మి, డీఎస్పీ రవిబాబు, సీఐలు ఉన్నారు.

జెడ్పీటీసి ఎన్నికలలో చెరి రెండు స్థానాలు కైవశం








పులివెందుల నవంబర్ 7 (సీమ వార్త): పులివెందుల నియోజకవర్గం పరిధిలో జరిగిన జడ్పిటిసి ఎన్నికలలో చెరి రెండు స్థానాలు కైవసం చేసుకున్నారు. పులివెందుల నియోజకవర్గ పరిధిలో మొత్తం 7 జడ్పిటిసి స్థానాలు ఉండగా వీటిలో సింహాద్రిపురం, తొండూరు, చక్రాయపేట మండలాల జడ్పిటిసిలు కూటమి అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు. మిగిలిన నాలుగు స్థానాలకు సంబంధించి పులివెందుల జడ్పిటిసి అభ్యర్థిగా భారతి యాదవ్ తన సమీప ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి సావిత్రి పై సుమారు 14 పైచిలుకు మెజారిటీతో విజయం సాధించారు. వేముల జడ్పిటిసి స్థానానికి సంబంధించి వైసీపీ అభ్యర్థి నాగేళ్ల సత్యప్రభావతమ్మ తన సమీప ప్రత్యర్థి కూటమి అభ్యర్థి విజయలక్ష్మిపై సుమారు 15 పైసలుకు మెజారిటీతో విజయం సాధించారు. అలాగే లింగాల నుంచి జెడ్పిటిసి టిడిపి అభ్యర్థి సరళ దేవి తన సమీప ప్రత్యర్థి పెద్దమల్లు శ్రీదేవిపై సుమారు 15 పైచిలుకు మెజారిటీతో విజయం సాధించారు. వేంపల్లి జెడ్పిటిసి స్థానం నుంచి వైసీపీ అభ్యర్థి బత్తల వెంకట శివమ్మ తన సమీప ప్రత్యర్థి జనసేన అభ్యర్థి బెస్త లక్ష్మీదేవి పై సుమారు 19వేల పైచిలుకు భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఈ విజయాల పట్ల ఆయా పార్టీల శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు

తెలుగుదేశం పార్టీ జడ్పిటిసి అభ్యర్థి సిరియాల ప్రసాద్ విజయం

21 ఓట్ల మెజార్టీతో వైసీపీ అభ్యర్థి రాజు నాయుడు పై గెలుపు

ఓబులదేవరచెరువు (నవంబర్7)సీమవార్త: ఓడి చెరువు మండలంలో తెలుగుదేశం పార్టీ జడ్పిటిసి అభ్యర్థి సిరియాల ప్రసాద్ జడ్పిటిసి అభ్యర్థిగా విజయం సాధించారు. తన సమీప వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజు నాయుడు పై 21 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. శనివారం కొత్తచెరువులో స్థానిక సంస్థల ఎన్నికల ఓట్ల లెక్కింపు జరిగింది.ఓడి చెరువు మండలానికి సంబంధించి జెడ్పిటిసి టిడిపి వైసిపి,అభ్యర్థుల మధ్య కౌంటింగ్ మొదటి రౌండ్ నుంచి ఉత్కంఠత నెలకొంది.మొదటి రౌండ్ లో వైసీపీ అభ్యర్థి రాజు నాయుడు 200 పై చిలుకు మెజార్టీ సాధించారు.అయితే రెండవ రౌండ్ లెక్కింపులో ఫలితాలు తారుమారువయ్యాయి. చివరికి టిడిపి అభ్యర్థి సిరియాల ప్రసాద్ 21 ఓట్ల మెజార్టీతో విజయ దుందభి మోగించారు.అలాగే ఉదయం నుంచి సాగిన ఎంపీటీసీ అభ్యర్థుల ఓట్ల లెక్కింపులో కూడా ఎంతో ఆసక్తి నెలకొంది. అలాగే ఓడి చెరువు మండలంలో మొత్తం14 ఎంపీటీసీ స్థానాలకు గాను టిడిపి7,వైసిపి7, స్థానాల్లో మెజార్టీ సాధించి సమానంగా నిలుతాయి.అయితే టిడిపి పార్టీ తరపున ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఓటు కలిసి వచ్చే అవకాశం ఉండడంతో టిడిపి అభ్యర్థి పిట్టా ఓబుల్ రెడ్డికి ఎంపీపీ పీఠం దక్కే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ ఎంపీపీ జడ్పిటిసి అభ్యర్థుల స్థానాలను సొంతం చేసుకోవడంతో నాయకులు కార్యకర్తల సంబరాలు అంబరాన్నంటాయి.



కాదలూరు ఎంపీటీసీగా శైలజా మోహన్‌రెడ్డి విజయభేరి

...భారీ మెజారిటీతో గెలుపు.. విజయ ధ్రువీకరణ పత్రం అందజేత.. భర్త కాదలూరు మోహన్‌రెడ్డికి కార్యకర్తల ఘన సత్కారం





డి.హీరేహాల్, నవంబర్ 7 (సీమవార్త): డి.హీరేహాల్ మండల పరిధిలోని కాదలూరు ఎంపీటీసీ ఎన్నికల్లో శైలజా మోహన్‌రెడ్డి భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. గ్రామ ఓటర్లు ఆమెకు విశేష మద్దతు పలకడంతో ప్రత్యర్థులపై ఆధిక్యం సాధించి ఎంపీటీసీ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఎన్నికల ఫలితాల్లో విజయం ఖరారైన అనంతరం ఎన్నికల అధికారులు ఆమెకు విజయ ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. రిటర్నింగ్ అధికారి రామచంద్రుడు, తహసీల్దార్ ఎస్.ఎస్. శ్రీనివాసులు, ఎంపీడీవో దాసనాయక్ సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా కూటమి నాయకులు ఆకాంక్షించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చొరవ చూపాలని, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అనంతరం శైలజా మోహన్‌రెడ్డి భర్త కాదలూరు మోహన్‌రెడ్డిని కూటమి కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. మార్కెట్ యార్డు చైర్మన్ ఉండాల హనుమంతరెడ్డి సమక్షంలో కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. తమ అభ్యర్థి భారీ మెజారిటీతో విజయం సాధించడంతో కూటమి శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. గ్రామంలో ఎన్నికల విజయోత్సాహం కనిపించింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ ఉండాల హనుమంతరెడ్డి, బీజేపీ నాయకుడు బోయ వన్నూరుస్వామి, ఇతర టీడీపీ నాయకులు, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

డి.హీరేహాల్ మండలంలో టీడీపీ క్లీన్‌స్వీప్

మొత్తం 13 ఎంపీటీసీ స్థానాలూ కైవసం.. అన్ని చోట్లా టీడీపీ అభ్యర్థుల విజయం

డి.హీరేహాల్, నవంబర్ 7 (సీమవార్త): డి.హీరేహాల్ మండలంలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. మండల పరిధిలోని మొత్తం 13 ఎంపీటీసీ స్థానాల్లోనూ టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు. దీంతో అన్ని స్థానాలను కైవసం చేసుకుని మండలంలో క్లీన్‌స్వీప్ నమోదు చేశారు. శనివారం ఎన్నికల అధికారులు వెల్లడించిన ఫలితాల ప్రకారం 13 స్థానాల్లో విజయం సాధించిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. మదేనహళ్లి నుంచి మల్లికార్జున, మాలపనగుడి నుంచి గవసిద్ధ నాయక్, డి.హీరేహాల్-1 నుంచి సంతోష్‌కుమారి, డి.హీరేహాల్-2 నుంచి కామాక్షి, డి.హీరేహాల్-3 నుంచి జి.హనుమంత్ విజయం సాధించారు. అలాగే ఓబుళాపురం నుంచి అన్నపూర్ణ, నాగలాపురం నుంచి కే.అనుమక్క, పులకుర్తి నుంచి లక్ష్మి, చర్లపల్లి నుంచి సరోజమ్మ, గొడిసెలపల్లి నుంచి హనుమంతరెడ్డి, ఎం.హనుమాపురం నుంచి కృష్ణారెడ్డి, కాదలూరు నుంచి పాటిల్ శైలజ, మురడి నుంచి వన్నూరప్ప గెలుపొందారు.ఈ విధంగా మండలంలోని మొత్తం 13 ఎంపీటీసీ స్థానాలనూ టీడీపీ అభ్యర్థులే దక్కించుకున్నారు. అన్ని స్థానాల్లోనూ విజయం నమోదు కావడంతో పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

పులివెందులలో డీఎస్పీ మురళీ నాయక్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు.

పులివెందుల నవంబర్ 7 (సీమ వార్త) పులివెందుల డిఎస్పి మురళి నాయక్ కౌంటింగ్ కేంద్రం వద్ద మీడియా తో రాష్ట్రంలో జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ పరిషత్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ నచికేతన్ ఆదేశాల మేరకు వైఎస్సార్ జిల్లా పులివెందులలో కౌంటింగ్ ప్రక్రియ అత్యంత ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముగించేందుకు పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది.ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ఉద్రిక్తతలకు తావులేకుండా ఉండేందుకు భారీగా పోలీసు బలగాలను మోహరించారు. కౌంటింగ్ కేంద్రం పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని పోలీస్ అధికారులు హెచ్చరించారు. కౌంటింగ్ కేంద్రంలోకి కేవలం అనుమతి పత్రాలు ఉన్న ఏజెంట్లు, అధికారులను మాత్రమే అనుమతించారు.ఇటీవల పోలింగ్ సమయంలో నియోజకవర్గంలో కొన్ని చోట్ల రాజకీయ పార్టీల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్న నేపథ్యంలో, ఓట్ల లెక్కింపు సజావుగా సాగేలా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ మురళీ నాయక్ స్వయంగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. కౌంటింగ్ ప్రక్రియ ముగిసి, ఫలితాలు వెల్లడయ్యే వరకు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని పోలీస్ యంత్రాంగం స్పష్టం చేసింది.ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఓట్ల లెక్కింపు సజావుగా ముగిసింది. ఇలాంటి విజయోత్సవ ర్యాలీలు జరగలేదని డిఎస్పి హోలీ నాయక్ తెలిపారు.



గౌనివారిపల్లి ఎంపీటిసి అభ్యర్థి విజయలక్ష్మి ఘన విజయం.



గోరంట్ల నవంబర్ 07 సీమ వార్త రాష్ట్రంలో ప్రతిష్టత్మకంగా జరిగిన జెడ్పి టిసి ఎంపీటిసి ఎన్నికల్లో గోరంట్ల మండలం గౌనివారిపల్లి తెలుగుదేశం పార్టీ కూటమి పార్టీలు బలపర్చిన అభ్యర్థి విజయలక్ష్మి తిరుపాల్ ఎంపీటిసిగా మెజార్టీ 474 ఓట్లుతో ఘన విజయం సాధించారు టిడిపి అభ్యర్థి విజయలక్ష్మి పై పోటీచేసిన ప్రత్యేర్తి వైకాపా అభ్యర్థి అశ్వినిపై ఘన విజయం సాధించిన విజయలక్ష్మి స్థానిక ఎంపీటిసి గెలుపు కోసం కృషి చేసిన తెలుగుదేశం కూటమి పార్టీల నాయకులు సింగిల్ విండో అధ్యక్షులు శేనంపల్లి రవి మోహన్ నాగభూషణం రోహిత్ కమ్మలవాండ్లపల్లి శ్రీనివాసులు తదితరులు విజయలక్ష్మి గెలుపు కోసం కృషి చేశారు ఈ సందర్భంగా ఎంపీటిసిగా గెలుపొందిన విజయలక్ష్మి తిరుపాల్ మాట్లాడుతూ తనకు గౌనివారిపల్లి ఎంపీటిసి అభ్యర్థిగా అవకాశం కల్పించిన రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే ఎంపీటిసిగా అఖండ మెజార్టీతో గెలిపించిన గౌనివారిపల్లి పంచాయతీ ప్రజలకు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులకు కార్యకర్తలు నూతన ఎంపీటిసి సభ్యురాలు విజయలక్ష్మి కృతజ్ఞతలు తెలియజేశారు

గోరంట్ల 3వ ఎంపీటిసి అభ్యర్థి....అలివేలమ్మ ఘన విజయం.



గోరంట్ల నవంబర్ 7 సీమ వార్త గోరంట్ల పట్టణంలోని 3 వ ఎంపీటిసి స్థానానికి పోటీచేసిన అలివేలమ్మ ప్రత్యేర్తి వైకాపా అభ్యర్థిపై 543 ఓట్లు మెజార్టీతో ఘన విజయం సాదించిన కూటమి అభ్యర్థి అలివేలమ్మ ఈ సందర్భంగా అలివేలమ్మ గెలుపు పట్ల పలువురు కూటమి పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఎంపీటిసి అభ్యర్థి అలివేలమ్మ మాట్లాడుతూ తనకు ఎంపీటిసి అభ్యర్థిగా అవకాశం కల్పించిన రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే తనకు అఖండ విజయం అందించిన 3 వ ఎంపీటిసి పరిధిలోని ప్రజలకు కూటమి నాయకులకు అలివేలమ్మ కృతజ్ఞతలు తెలిపారు


ఎన్ పి కుంట మండలంలో వైసీపీకి జెడ్పిటిసి స్థానం... ఎంపీటీసీల్లో కూటమికి 6, వైసిపి కి 3 స్థానాలు.....



నంబులపూలకుంట:నవంబర్ 07 (సీమవార్త):నంబులపూకుంట మండలంలో జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో ఒక జడ్పిటిసి అభ్యర్థిగా ముసల్ రెడ్డి గారి అనురాధమ్మ గెలుపొందారు, 9 ఎంపీటీ స్థానాల్లో 5 మంది తెదేపా అభ్యర్థులు, ఒక జనసేన అభ్యర్థి, మరో ముగ్గురు వైకాపా అభ్యర్థులు గెలుపొందారు. గెలుపొందిన అభ్యర్థులు వివరాలు. వెలిచలమల, డి నారాయణమ్మ 43 ఓట్లతో, ఎన్ పి కుంట 1 నుంచి ఎస్ సైదాబాను 80 ఓట్లతో, పి కొత్తపల్లి నుంచి తొలిప్రేమ 28 ఓట్లతో, ఎదురుదొన నుంచి కమలమ్మ 135 ఓట్లతో, బలిజిపల్లి రవీంద్రనాథ్ 98 ఓట్లతో, ఎన్ పి కుంట, 2 జనసేన అభ్యర్థి అశోక్ 153 ఓట్లతో విజయం సాధించారు. తూర్పునడం పల్లి నుంచి వైకాపా అభ్యర్థి వెంకటరామిరెడ్డి 45 ఓట్లతో, ధనియన్ చెరువు నుంచి భగవద్గీత 45 ఓట్లతో, మర్రి కొమ్మ దీన్నే నుంచి వి వనజ 227 ఓట్లతో గెలుపొందారు. గెలుపొందిన అభ్యర్థులకు ఎన్నికల అధికారి ధృపత్రాలను అందజేశారు.

6 ఎంపీటీసీ స్థానాలలో నాలుగు స్థానాల్లో టీడీపీ విజయం

రెండు స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థుల విజయం



టి. సుండుపల్లి నవంబర్ 7 సీమ వార్త మండల పరిధిలోని ఎంపీటీసీ ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులుగాఎన్నికలు జరిగిన ఆరు ఎంపీటీసీ స్థానాల్లో మాచిరెడ్డిపల్లె కంబాల సుధాకర్ 567 ముడుంపాడు బుక్కే సురేష్ నాయక్ 1,966,పెద్దినేని కాలువ చంద్రగిరి మారుతి కుమార్ 2,396, బాగంపల్లి చెరుకు కృష్ణవేణి 131 విజయం సాధించారు. స్వతంత్ర అభ్యర్థులుగా తిమ్మసముద్రం శివకుమార్ నాయుడు (ఏసీ గుర్తు) 708,రాయవరం సంబెట సంధ్యారాణి (బుట్ట గుర్తు) 321 ఓట్ల తో విజయం సాధించారు. ఇప్పటికీ టిడిపి ఐదు ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవం కాగా ఇప్పటికీ టిడిపికి 9 మంది ఎంపీటీసీలు విజయం సాధించారు.

సైకిల్ స్పీడ్ కు... చతికిల పడ్డ ప్యాన్.


:-ఎనిమిది ఎంపీటీసీ లు టీడీపీ కైవసం.



పెనుకొండ నవంబర్7 సీమవార్త. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గురువారం జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో 8ఎంపీటీసీ ల స్థానాలను టీడీపీ కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా శనివారం ఉదయం నుంచి కౌంటిగ్ జరగగా ఎర్రమంచి రాజశేఖర్ (టీడీపీ)తన ప్రత్యర్థి వైకాపా అభ్యర్థి పై 400ఓట్లు,దుద్దేబండ బోయ రామకృష్ణ (టీడీపీ) తమ సమీప ప్రత్యర్థి వైకాపా అభ్యర్థి పై 75 ఓట్లు, గుట్టూరు బోయ ఆదిశేషు(టీడీపీ)తమ సమీప ప్రత్యర్థి వైకాపా అభ్యర్థి పై 1066ఓట్లు, మావటూరు సంపతి కృష్ణమ్మ, (టీడీపీ)తమ సమీప వైకాపా అభ్యర్థి పై 131 ఓట్లు, నాగలూరు ఎంపీటీసీ దండుమమత ఈశ్వర(ప్రసాద్(టీడీపీ)తమ సమీప వైకాపా అభ్యర్థి 412 ఓట్లు మెజార్టీ తో గెలుపొందారు. రాంపురం ఎంపీటీసీ (టీడీపీ,)అభ్యర్థి ముత్యాలు నాయక్ సమ సమీప ప్రత్యర్థి వైకాపా అభ్యర్థి పై 550 ఓట్ల మెజార్టీ తో గెలు పోందారు. మునిమడుగు టీడీపీ అభ్యర్థి లక్ష్మీదేవి రవీంద్ర రెడ్డి తన సమీప ప్రత్యర్థి వైకాపా అభ్యర్థి పై 682 ఓట్లతో గెలుపొందారు. శెట్టిపల్లి పీరిబాయి(టీడీపీ)తన సమీప వైకాపా అభ్యర్థి పై.265 ఓట్లతో గెలుపొందారు.

కుమ్మరి వాండ్లపల్లి ఎంపీటీసీ-1 స్థానంలో మూడే శాంతమ్మ ఘనవిజయం.....

250 ఓట్ల మెజారిటీతో విజయం.. విజయోత్సవ ర్యాలీలో బత్తల హరిప్రసాద్.....



నంబులపూలకుంట,కదిరి: నవంబర్ 7 (సీమవార్త):కదిరి మండలం రూరల్ పరిధిలోని కుమ్మరి వాండ్లపల్లి ఎంపీటీసీ-1 స్థానానికి జరిగిన ఎన్నికల్లో మాజీ సర్పంచ్ మణికంఠ నాయక్ తల్లి మూడే శాంతమ్మ ఘనవిజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థిపై 250 ఓట్ల మెజారిటీతో గెలుపొందడంతో గ్రామంలో విజయోత్సవ వాతావరణం నెలకొంది. ఎన్నికల్లో మూడే శాంతమ్మకు ఓటర్లు విశేషంగా మద్దతు పలికి అత్యధిక మెజారిటీతో గెలిపించారు. ఈ విజయంతో ఆమె కుటుంబ సభ్యులు, అభిమానులు, మద్దతుదారులు ఆనందం వ్యక్తం చేశారు.

కుమ్మరి వాండ్లపల్లి ఎంపీటీసీ-1 స్థానంలో మూడే శాంతమ్మ ఘనవిజయం.....

250 ఓట్ల మెజారిటీతో విజయం.. విజయోత్సవ ర్యాలీలో బత్తల హరిప్రసాద్.....



నంబులపూలకుంట,కదిరి: నవంబర్ 7 (సీమవార్త):కదిరి మండలం రూరల్ పరిధిలోని కుమ్మరి వాండ్లపల్లి ఎంపీటీసీ-1 స్థానానికి జరిగిన ఎన్నికల్లో మాజీ సర్పంచ్ మణికంఠ నాయక్ తల్లి మూడే శాంతమ్మ ఘనవిజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థిపై 250 ఓట్ల మెజారిటీతో గెలుపొందడంతో గ్రామంలో విజయోత్సవ వాతావరణం నెలకొంది. ఎన్నికల్లో మూడే శాంతమ్మకు ఓటర్లు విశేషంగా మద్దతు పలికి అత్యధిక మెజారిటీతో గెలిపించారు. ఈ విజయంతో ఆమె కుటుంబ సభ్యులు, అభిమానులు, మద్దతుదారులు ఆనందం వ్యక్తం చేశారు.

మునిమడుగు ఎంపీటీసీ అభ్యర్థి లక్ష్మీదేవి రవీంద్ర రెడ్డి ఘన విజయం.



పెనుకొండ నవంబర్ 7 సీమవార్త. స్థానిక సంస్థల ఎన్నికల్లో మునిమడుగు ఎంపీటీసీ అభ్యర్థి లక్ష్మీదేవిరవీంద్రరెడ్డి తన సమీప ప్రత్యర్థి వైకాపా అభ్యర్థి రాములమ్మపై 682 ఓట్ల మెజార్టీ తో గెలుపొందారు.శనివారం జరిగిన కౌంటింగ్ లో తన సమీప ప్రత్యర్థిపై విజయం సాధించారు.గెలిసిన సందర్భంగా వారు మంత్రి ఇంటికెళ్లి మంత్రి భర్త వెంకటేశ్వరరావుకు పుష్పగు చ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లడుతూ ప్రజాసేవే ముఖ్యమన్నారు. నన్ను గెలిపించిన ఓటర్లకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ప్రజాసేవకే అంకితమవుతానన్నారు. తనకు ఓటు వేసి గెలింపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

డి.హీరేహాల్ 3 ఎంపీటీసీగా జి.హనుమంతు ఘన విజయం

భారీ మెజారిటీతో గెలుపు.. పూలమాలలు వేసి ఘనంగా సత్కరించిన టీడీపీ కార్యకర్తలు



డి.హీరేహాల్, నవంబర్ 7 (సీమవార్త): డి.హీరేహాల్ మండల కేంద్రం ఎంపీటీసీ స్థానంలో టీడీపీ అభ్యర్థి జి.హనుమంతు భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఆయన విజయంపై కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు గంటె నాగరాజు, చెలిమె చంద్రబాబు, గోవర్ధన్, గంటే అంజి, మకాసి బసవరాజు తదితరులు పాల్గొని జి.హనుమంతును అభినందించారు.

ఎన్ పి కుంట మండలంలో వైసీపీకి జెడ్పిటిసి స్థానం...

ఎంపీటీసీల్లో కూటమికి 6, వైసిపి కి 3 స్థానాలు.....



నంబులపూలకుంట:నవంబర్ 07 (సీమవార్త):నంబులపూకుంట మండలంలో జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో ఒక జడ్పిటిసి అభ్యర్థిగా ముసల్ రెడ్డి గారి అనురాధమ్మ గెలుపొందారు, 9 ఎంపీటీ స్థానాల్లో 5 మంది తెదేపా అభ్యర్థులు, ఒక జనసేన అభ్యర్థి, మరో ముగ్గురు వైకాపా అభ్యర్థులు గెలుపొందారు. గెలుపొందిన అభ్యర్థులు వివరాలు. వెలిచలమల, డి నారాయణమ్మ 43 ఓట్లతో, ఎన్ పి కుంట 1 నుంచి ఎస్ సైదాబాను 80 ఓట్లతో, పి కొత్తపల్లి నుంచి తొలిప్రేమ 28 ఓట్లతో, ఎదురుదొన నుంచి కమలమ్మ 135 ఓట్లతో, బలిజిపల్లి రవీంద్రనాథ్ 98 ఓట్లతో, ఎన్ పి కుంట, 2 జనసేన అభ్యర్థి అశోక్ 153 ఓట్లతో విజయం సాధించారు. తూర్పునడం పల్లి నుంచి వైకాపా అభ్యర్థి వెంకటరామిరెడ్డి 45 ఓట్లతో, ధనియన్ చెరువు నుంచి భగవద్గీత 45 ఓట్లతో, మర్రి కొమ్మ దీన్నే నుంచి వి వనజ 227 ఓట్లతో గెలుపొందారు. గెలుపొందిన అభ్యర్థులకు ఎన్నికల అధికారి ధృపత్రాలను అందజేశారు.

చిలకం మధు గెలుపు పై.....గోరంట్లలో జనసేన నాయకుల విజయోత్సవ సంబరాలు



గోరంట్ల నవంబర్ 7 సీమ వార్త.పుట్టపర్తి జడ్పీటీసీగా జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు చిలకం మధుసూదన్ రెడ్డి ఘన విజయం సాధించిన సందర్భంగా గోరంట్లలో జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బాణసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ విజయోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి సి. వెంకటేష్, బుదిలి సింగిల్ విండో డైరెక్టర్ నవీన్, మండల నాయకులు శ్రీనివాసులు. గోవిందప్ప ఆటో రాజేష్, గాజుల రమేష్, హేమంత్, సింగిరెడ్డిపల్లి రమేష్, మైలారి ఈశ్వర, మాజీ వార్డు మెంబర్ సత్తి, తిరుపాల్ నాయక్, అనిల్ యాదవ్, మంజు, రఘునాథ్, అనిల్ తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ విజయం జనసేన పార్టీ బలోపేతానికి, ప్రజల్లో పార్టీ పట్ల ఉన్న ఆదరణకు నిదర్శనం. రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ చిలకం మధుసూదన్ రెడ్డి కి హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు

సైకిల్ స్పీడు ఫ్యాను లో వోల్టేజ్

సోమందేపల్లి నవంబర్ 7 సీను వార్త మండల వ్యాప్తంగా 14 ఎంపీటీసీ స్థానాలు ఉండగా 12 ఎంపీటీసీ స్థానాలను కూటమి అభ్యర్థులు కైవసం చేసుకోగా రెండు స్థానాలను వైసీపీ అభ్యర్థులు గెలుపొందారు. దీంతో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా ఎన్టీఆర్ సర్కిల్ వద్ద బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

చెన్నేకొత్తపల్లి మండలంలో టీడీపీ హవా ఎంపీపీ పదవి టీడీపీ కైవసం

13 ఎంపీటీసీ స్థానాల్లో 11 స్థానాలు టీడీపీ ఖాతాలోకి





చెన్నేకొత్తపల్లి నవంబర్ 07 (సీమ వార్త) : స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా చెన్నేకొత్తపల్లి మండలంలోని ఒక జడ్ పి టీ సి అలాగే 13 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగగా వీటిలో నామినేషన్ల సమయంలో 5 ఎంపీటీసీ లు ఏకగ్రీవం ద్వారా టీడీపీ కైవసం చేసికొనియున్న సంగతి తెలసిందే. మిగతా 8 ఎంపీటీసీ స్థానాలకు ఒక జడ్ పి టీ సి స్థానాలకు మండలంలోని ఎంపీటీసీ ఎన్నికల ప్రజా తీర్పులో తెలుగుదేశం పార్టీ ఆధిపత్యం చాటుకుంది. మొత్తం 13 ఎంపీటీసీ స్థానాలకు గాను ఐదు స్థానాలను టీడీపీ ఏకగ్రీవంగా దక్కించుకోగా, ఎన్నికలు జరిగిన స్థానాల్లో టీడీపీ ఆరు స్థానాల్లో విజయం సాధించింది.వీటిలో గంగినేపల్లి ఎంపీటీసీ గా టీడీపీ కి చెందిన శీలం ఫణీంద్ర వైసిపి కి చెందిన చిల్లా శివయ్య పై 238 ఓట్ల మెజారిటీతో గెలిచారు. న్యామద్దెల ఒకటవ ఎంపీటీసీ గా టీడీపీ కి చెందిన రాములమ్మ వై. సి .పి కి చెందిన ఈశ్వరమ్మ పై 71 ఓట్ల మెజారిటీతో గెలచింది. న్యామద్దెల రెండవ ఎంపీటీసీ గా టీడీపీ కి చెందిన కత్తెపెద్దన్న వైసిపి కి చెందిన బిల్లె అనసూయ పై 98 ఓట్ల మెజారిటీతో గెలచారు. ప్యాధిండి ఎంపీటీసీ గా టీడీపీ కి చెందిన గుజ్జుల కల్యాణి వైసిపి కి చెందిన పూజారి గంగమ్మ పై 886 ఓట్ల మెజారిటీతో గెలిచారు. ముష్టికోవెల ఎంపీటీసీ గా టీడీపీ కి చెందిన బూడిద నాగలక్ష్మమ్మ ,వైసిపి కి చెందిన తలారి జ్యోతి పై 36 ఓట్ల మెజారిటీతో గెలిచారు. మేడాపురం రెండవ ఎంపీటీసీ గా టీడీపీ కి చెందిన వెట్టి నరసింహ మూర్తి వైసిపి కి చెందిన పులేటిపల్లి మల్లికార్జున పై 11 ఓట్ల మెజారిటీతో గెలిచారు. చెన్నేకొత్తపల్లి ఒకటవ ఎంపీటీసీ గా వైసిపి కి చెందిన దుర్గంపూడి శ్రీనివాసరెడ్డి (ఎస్.టి.డి) టీడీపీ కి చెందిన మాడెం సూర్యనారాయణరెడ్డి పై 99 ఓట్ల మెజారిటీతో గెలిచారు. అలాగే ఓబులంపల్లి ఎంపీటీసీ గా వైసిపి కి చెందిన డోలా ఆదిలక్ష్మమ్మ టీడీపీ కి చెందిన ఎజ్జే మల్లమ్మ పై 3 ఓట్ల మెజారిటీతో గెలిచారు.కానీ వూఈ విషయంలో ఇరుపార్టీల వారు వాదోపవాదాలు చేసుకొనియున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రెండు స్థానాల్లో గెలుపొందింది. దీంతో మొత్తం 13 ఎంపీటీసీ స్థానాల్లో టీడీపీ 11 స్థానాలను కైవసం చేసుకుని స్పష్టమైన ఆధిక్యత సాధించింది. వైసీపీ రెండు స్థానాలకే పరిమితమైంది. ఈ ఫలితాలతో చెన్నేకొత్తపల్లి మండల పరిషత్ అధ్యక్ష (ఎంపీపీ) పదవి టీడీపీకి దక్కనుంది. ఎన్నికల ప్రచారంలో ఆయా పార్టీల అభ్యర్థులు హోరాహోరీగా తలపడినప్పటికీ, ఓటర్లు తమ తీర్పును స్పష్టంగా వెల్లడించారు. ఏకగ్రీవాలు, ఎన్నికల ఫలితాలు కలిపి టీడీపీకి అనుకూలంగా రావడంతో మండల పరిషత్‌పై ఆ పార్టీ పట్టు సాధించింది. ప్రజల తీర్పుతో టీడీపీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.జడ్ పి టీ సి స్థానానికి సంబంధించిన ఫలితాలు వెల్లడి కావాల్సియున్నది.మొత్తానికి ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.

సైకిల్ జోరు... ఉడిపడిన ఫ్యాన్.

:-ఎనిమిది ఎంపీటీసీ లు టీడీపీ కైవసం.









పెనుకొండ నవంబర్7 సీమవార్త. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గురువారం జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో 8ఎంపీటీసీ ల స్థానాలను టీడీపీ కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా శనివారం ఉదయం నుంచి కౌంటిగ్ జరగగా ఎర్రమంచి రాజశేఖర్ (టీడీపీ)తన ప్రత్యర్థి వైకాపా అభ్యర్థి పై 400ఓట్లు,దుద్దేబండ బోయ రామకృష్ణ (టీడీపీ) తమ సమీప ప్రత్యర్థి వైకాపా అభ్యర్థి పై 75 ఓట్లు, గుట్టూరు బోయ ఆదిశేషు(టీడీపీ)తమ సమీప ప్రత్యర్థి వైకాపా అభ్యర్థి పై 1066ఓట్లు, మావటూరు సంపతి కృష్ణమ్మ, (టీడీపీ)తమ సమీప వైకాపా అభ్యర్థి పై 131 ఓట్లు, నాగలూరు ఎంపీటీసీ దండుమమత ఈశ్వరప్రసాద్(టీడీపీ)తమ సమీప వైకాపా అభ్యర్థి 412 ఓట్లు మెజార్టీ తో గెలుపొందారు. రాంపురం ఎంపీటీసీ (టీడీపీ,)అభ్యర్థి ముత్యాలు నాయక్ సమ సమీప ప్రత్యర్థి వైకాపా అభ్యర్థి పై 550 ఓట్ల మెజార్టీ తో గెలు పోందారు. మునిమడుగు టీడీపీ అభ్యర్థి లక్ష్మీదేవి రవీంద్ర రెడ్డి తన సమీప ప్రత్యర్థి వైకాపా అభ్యర్థి పై 682 ఓట్లతో గెలుపొందారు. శెట్టిపల్లి పీరిబాయి(టీడీపీ)తన సమీప వైకాపా అభ్యర్థి పై 265 ఓట్లతో గెలుపొందారు.

డి.హీరేహాల్ జడ్పీటీసీగా విజయం సాధించిన బోయ వన్నూరస్వామికి ఘన సన్మానం



డి.హీరేహాల్, నవంబర్ 7 (సీమవార్త): డి.హీరేహాల్ జడ్పీటీసీ స్థానంలో కూటమి అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన బోయ వన్నూరస్వామిని మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వన్నూరస్వామికి పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జడ్పీటీసీగా విజయం సాధించిన బోయ వన్నూరస్వామికి అభినందనలు తెలియజేస్తూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మండల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం తాలూకా వాల్మీకి సమితి అధ్యక్షుడు మకాసి వెంకటేష్, వడ్డే మరెన్న, నాగయ్య, కనికిరి వన్నూరస్వామి, మైనారిటీ అధ్యక్షుడు ఖాసీం పీరా, రామకృష్ణ, గంటె వెంకటేష్, లాలిస్వామి తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

బూదిలిలో జెండా ఎగురేసిన వైసిపి.

.... బూదిలి వైసీపీ ఎంపీటీసీగా నాగజ్యోతి 49 ఓట్ల తో విజయం.



గోరంట్ల నవంబర్ 7 సీమ వార్త గోరంట్ల మండలంలోని బూదిలి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి నాగజ్యోతి 49 ఓట్లతో ఘన విజయం సాధించారు. గోరంట్ల మండలంలోని 22 ఎంపీటీసీల ఎన్నికల ఫలితాలలో భాగంగా శనివారం సాయంత్రానికి 10 ఎంపీటీసీ ఫలితాలు వెలువడితే అందులో 9 టిడిపికి ఒకటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫలితం సాధించింది.

జీనం కొట్టున....త్రిబుల్ సెవెన్ (777) షాట్.

.... వెంకటరమణ పల్లి టిడిపి ఎంపీటీసీగా జీనం నరేష్ ఘనవిజయం.

.... ఎంపీపీ అభ్యర్థిగా మెజారిటీ ఎంపీటీసీలతో గద్దనెక్కనున్న నరేష్.



గోరంట్ల నవంబర్ 7 సీమ వార్త. గోరంట్ల మండలంలోని వెంకటరమణ పల్లి తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీగా పోటీ చేసిన జీఎం నరేష్ 777 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. ఎంపీటీసీగా విజయం సాధించిన నరేష్ ఎంపీపీ అభ్యర్థిగా అత్యధిక మెజారిటీ ఎంపీటీసీలతో గద్దనెక్కడున్నారు. నరేష్ గెలుపు పై స్థానిక ఎంపీటీసీ పరిధిలోని పార్టీ సీనులతో పాటు మండల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గుట్టూరు ఎంపీటీసీ అభ్యర్థిగా ఆదిశేషు గెలుపు

1,050 ఓట్ల మెజారిటీతో ఆదిశేషు విజయం



పెనుకొండ నవంబర్ 7 తెలుగు స్వరం: పెనుకొండ మండలం గుట్టూరు ఎంపీటీసీ స్థానంలో టీడీపీ అభ్యర్థి ఆదిశేషు ఘన విజయం సాధించారు. శనివారం పెనుకొండలోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఓట్ల లెక్కింపులో వైసీపీ ప్రత్యర్థి నిర్మలపై 1,050 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. దీంతో గుట్టూరు ఎంపీటీసీ స్థానాన్ని టీడీపీ కైవసం చేసుకుంది. ఆదిశేషు విజయంతో టీడీపీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదిశేషు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గుట్టూరు గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

గెలుపు దిశగా జ డ్పీటీసీ టీడీపీ అభ్యర్థి యశోద కేశవయ్య.



పెనుకొండ నవంబర్ 7 సీమవార్త. స్థానిక సంస్థల ఎన్నికల్లో పెనుకొండ జడ్పీటీసీ అభ్యర్థి గా యశోద కేశవయ్య గెలుపు దిశగా దూసుకెళ్తున్నారు. శనివారం పట్టణంలోని పరిటాల డిగ్రీ కళాశాలలో జరిగిన కౌంటింగ్ లో తన సమీప ప్రత్యర్థి వైకాపా అభ్యర్థి సువర్ణప్రకాష్ రెడ్డి లపై రెండో రౌండు పూర్తి అయ్యేసరికి 2214ఆధిక్యంలో కోనసాగుతున్నారు.

గెలిచిన ఎంపీటీసీ లను అభినందనలు తెలిపిన మంత్రి సవిత

--ఎంపీటీసీ 1,2,3,4,5 ఎంపీటీసీ లకు బి ఫారం అందజేత



సోమందేపల్లి నవంబర్ 7 సీమ వార్త పెనుకొండ తెదేపా కార్యాలయం లో 1 వ ఎంపీటీసీ సాయిలీల సతీష్, 2 వెంకటరమణ నాగేంద్ర, 3 దేవాంగం సోమశేఖర్, 4 అమర్నాథ్ యాదవ్, 5 ఎంపీటీసీ ఉ ఎంపీపీ నీరుగంటి చంద్రశేఖర్ ని మంత్రి సవిత, టీడీపీ నాయకులు వెంకటేశ్వరరావు సన్మానం చేశారు. ఎంపీటీసీ, ఎంపీపీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేసిన బీజేపీ యువ నాయకులు ఎస్ ఆర్ పార్థసారథిరెడ్డి ని మంత్రి సవిత ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

సూపర్ 6 కొట్టిన 6 వ ఎంపిటిసి నందిని.

.... అసెంబ్లీ టాపర్ గా 1124 ఓట్ల మెజారిటీతో... గోరంట్ల ఆరవ టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి నందిని ఘన విజయం.



గోరంట్ల నవంబర్ 7 సీమ వార్త. గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలోని 6 వ ఎంపీటీసీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన నందిని శ్రీకాంత్ యాదవ్ పెనుగొండ నియోజకవర్గం లోని అత్యధిక మెజార్టీతో ఘనవిజయం సాధించిన ఘనత దక్కింది. స్థానిక మండల పరిషత్ ఎన్నికల పోరులో సోమవారం జరిగిన కౌంటింగ్ లు తెలుగుదేశం పార్టీ తరఫున అత్యధికంగా 11 24 ఓట్ల బంపర్ మెజార్టీతో గెలుపొంది నియోజకవర్గంలోనే అత్యధిక మెజార్టీ సాధించిన అభ్యర్థిగా నిలిచారు. సందర్భంగా గెలుపు అనంతరం పెనుగొండ పట్టణంలోని మంత్రి కార్యాలయంలో మంత్రి సవితమ్మకు శుభాకాంక్షలు తెలియజేసి గజమాలతో మంత్రిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భర్త మండల టిడిపి నాయకులు శ్రీకాంత్ యాదవ్, ఆరవ ఎంపిటిసి పరిశీలకులు గుమ్మయగారిపల్లి హరి, కసిరెడ్డిపల్లి రాజారెడ్డి, తదితరులు ఉన్నారు.

డి.హీరేహాల్ జడ్పీటీసీ స్థానంలో కూటమి అభ్యర్థి ఘన విజయం

678 ఓట్ల భారీ మెజారిటీతో విజయభేరి.. కూటమి శ్రేణుల్లో సంబరాలు



డి.హీరేహాల్, నవంబర్ 7 (సీమవార్త): డి.హీరేహాల్ జడ్పీటీసీ స్థానంలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థి 678 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. ప్రత్యర్థి అభ్యర్థిపై స్పష్టమైన ఆధిక్యం కనబరిచి విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఈ విజయంతో కూటమి నాయకులు, కార్యకర్తల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. గెలుపొందిన అభ్యర్థికి పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు. విజయం అనంతరం రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఎన్నికల అధికారులతో కలిసి గెలుపొందిన కూటమి అభ్యర్థికి డిక్లరేషన్ ఫారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగల్లి రాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాల హనుమంతరెడ్డి, కాదలూరు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొని అభ్యర్థికి అభినందనలు తెలిపారు.

హిందూపురం నియోజకవర్గం జడ్పిటిసి ఎంపిటిసి ఓట్ల లెక్కింపు.



హిందూపురం: నవంబర్ 7 సీమ వార్త. హిందూపురం నియోజకవర్గం జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలు స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో ఓట్ల లెక్కింపు శనివారం భారీ బందోబస్తు మధ్య జరిగింది. ఉదయం నుంచి రాత్రి 8 గంటల వరకు జరిగిన కౌంటింగ్ కార్యక్రమం సాగింది. నియోజకవర్గంలోని మొత్తం 43 ఎంపీటీసీ స్థానాల జరిగిన ఓట్ల లెక్కింపు ఇలా ఉన్నాయి.నియోజకవర్గంలోని హిందూపూర్ మండలంలో 13 ఎంపీటీసీ స్థానాలు టిడిపి కైవసం చేసుకోగా వైసిపి ఒక స్థానం జనసేన ఒక స్థానాన్ని గెలుపొందాయి అలాగే లేపాక్షి మండలం 13 ఎంపీటీసీ స్థానాలకు టిడిపి 10 స్థానాలు కైవసం చేసుకోగా వైసిపి మూడు స్థానాలు గెలుపొందింది . అలాగే చలవత్తూరు మండలంలో 15 ఎంపీటీసీ స్థానాలకు 13 స్థానాలు టీడీపీ కైవసం చేసుకోగా వైసిపి ఒకటి జనసేన ఒకటి స్థానానికి పరిమితమయ్యాయి. ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన కౌంటింగ్ ప్రక్రియ రాత్రి 9 గంటల వరకు సాగింది. భారీ పోలీస్ బందోబస్తు మధ్య ఇలాంటి ఘర్షణకు తావు లేకుండా ప్రశాంతంగా జరిగాయి ఈ సందర్భంగా ఏఎస్పి అంకిత సురానా పర్యవేక్షణలో డిఎస్పి రవిబాబు స్థానిక సీఐల తో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.నియోజకవర్గంలోని మూడు జడ్పిటిసి స్థానాలు వివరాలు.హిందూపురం నియోజకవర్గంలో రాత్రి వరకు జరిగిన కౌంటింగ్ ప్రక్రియలో లేపాక్షి మండలం టిడిపి జడ్పిటిసి అభ్యర్థి చంద్రకళ10,406 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. హిందూపురం, చిలమత్తూరు మండలాల జడ్పిటిసి వివరాలు తెలియాల్సి ఉంది.

కొనసాగుతున్న జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్,







పెద్దకోట్ల లో బిజెపి గెలుపు,
చిల్ల కొండయ్య పల్లి ఎంపీటీసీ టిడిపి కైవసం,
దాడి తోట ఎంపీటీసీ స్థానంలో వైసీపీ గెలుపు,

తాడిమర్రి నవంబర్ 7(ఆంధ్రప్రభ) తాడిమర్రి మండల జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ మందకొడిగా సాగుతోంది. శనివారం ధర్మవరం బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కౌంటింగ్ ప్రక్రియ సాయంత్రం ఏడు గంటల వరకు అందిన సమాచారం మేరకు పెద్దకోట్ల ఎంపీటీసీ స్థానం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన ఆరువేటి నాగరత్నమ్మ సమీప వైసిపి అభ్యర్థి పై 225 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. చిల్ల కొండయ్య పల్లి ఎంపీటీసీ స్థానం నుండి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన దాసగానిపల్లి బాల నరసింహులు సమీప వైసీపీ అభ్యర్థి పై 110 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. దాడి తోట ఎంపీటీసీ స్థానం నుండి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన రాజేష్ రెడ్డి సమీప బీజేపీ అభ్యర్థి పై 648 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు.కునుకుంట్ల ఎంపీటీసీ స్థానం నుండి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన గవిరెడ్డి పద్మావతి సమీప వైసిపి అభ్యర్థి పై 169 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.పిన్నదరి ఎంపీటీసీ స్థానం నుండి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన కూచి నాగవేణి సమీప వైసీపీ అభ్యర్థిపై 419 ఓట్లబారీమెజారిటీతో గెలుపొందారు. తాడిమర్రి ఎంపీటీసీ స్థానం నుండి వైసీపీ తరపున పోటీ చేసిన అంకే నారాయణస్వామి (గాంధీ) సమీప టిడిపి అభ్యర్థి పై 212 ఓట్ల ఆదిక్యంతో గెలుపొందారు. నార్సింపల్లి ఎంపీటీసీ స్థానం నుండి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన ఈశ్వరమ్మ సమీప వైసీపీ అభ్యర్థి పై సుమారు 390 ఓట్ల ఆదిక్యంతో గెలుపొందారు. సీసీ రేవ్ ఎంపీటీసీ స్థానం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన నారాయణస్వామి (బ్రహ్మయ్య) సమీప వైసీపీ అభ్యర్థి పై 58 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.ఎం అగ్రహారం ఎంపీటీసీ స్థానం నుండి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన రాణి నమ్రతారెడ్డి సమీప టిడిపి అభ్యర్థి పై 838 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు.

ఎన్నికల బరికి మేము అర్హులే అని నిరూపించుకున్న ఆ ఇద్దరు.

.... గోరంట్ల 1, కమ్మవారి పల్లి లో పోటీ చేసిన ఇద్దరు జనసేన అభ్యర్థులు.
ఊహించని విధంగా ఓట్లు సాధించి....
అబ్బురపరచిన వైనం.

గోరంట్ల నవంబర్ 8 సీమ వార్త.

గోరంట్ల మండలంలో జరుగుతున్న జిల్లా పరిషత్ మరియు మండల పరిషత్ ఎన్నికల్లో జనసేన తన హవా చాటుకుంది. కూటమిపోతుల భాగంగా గోరంట్ల మండల జడ్పిటిసి స్థానం నుంచి జనసేన అభ్యర్థి బరిలో దిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కూటమిలో సీట్ల సర్దుబాటులో ఏకా అభిప్రాయం లేక గోరంట మండలంలోని కమ్మవారి పల్లి మరియు గోరంట్ల 1 స్థానాలు జనసేన పార్టీ శ్రేణులు టిడిపి తో పాటు జనసేన సైతం పోటీకి సిద్ధమై బరిలో దిగారు. అయితే బలమైన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కి దీటుగా జనసేన పార్టీ ఆ ఇద్దరు అభ్యర్థులు ఊహించని విధంగా ఓట్లు



సాధించడం తీవ్ర చర్చ నీ అంశంగా మారింది. ప్రధానంగా గోరంట్ల 1 వ ఎంపీటీసీ స్థానాన్ని అధికార పార్టీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ పట్టణ అధ్యక్షులు కక్కల రఘునాథ్ రెడ్డికి అప్పగించింది. అయితే అదే స్థానం నుంచి జనసేన పార్టీ నుంచి సైతం బలిజ సామాజి వర్గానికి చెందిన స్టోరీ డీలర్ పాగుతోట వెంకటేష్ కి అధిష్టానం బీఫామ్ ఇచ్చింది.

దీంతో అన్ని రకాల బలంతో అధికార పార్టీ అభ్యర్థి రఘునాథ్ రెడ్డి విస్తృతంగా పార్టీ శ్రేణులతో ప్రచారం నిర్వహించి విజయం సాధించారు. అయితే అదే ఎంపిటిసి స్థానం నుంచి పోటీ చేసిన జనసేన అభ్యర్థి వెంకటేష్ ఊహించిన విధంగా 380 ఓట్లు సాధించి అందరినీ ఆశ్చర్యపరిచాడు.

అలాగే కమ్మవారిపల్లి ఎంపీటీసీ స్థానాన్ని తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి కేటాయించినప్పటికీ అక్కడ సైతం జనసేన పార్టీ అభ్యర్థి పోటీ చేయడం ఊహించిన విధంగా 300 పైగా ఓట్లు రావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

ఈ రెండు స్థానాల్లో క్షేత్రస్థాయిలో ప్రజల చేత ఎన్నుకోబడేందుకు మేము సైతం అర్హులేనని కూటమి ప్రభుత్వంలో మాకు సీట్లు దక్కక పోవడంతో పోటీ చేయవలసి వచ్చిందని అయితే ప్రజల నుంచి మంచి ఆదరణ ఉందని నిరూపించుకున్నామని ఆ ఇద్దరు అభ్యర్థుల అభిప్రాయపడుతున్నారు.

రాష్ట్ర ఛాంపియన్‌గా నిలిచిన నిజామాబాద్ జట్టులో ప్రాతినిధ్యం వహించి స్వర్ణపతకం సాధించిన సత్యశోధక్ విద్యార్థిని నర్మల స్నితికా రెడ్డి.

హర్షం వ్యక్తం చేసిన సత్యశోధకు పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ :నర్సయ్య

సిరికొండ : సిరికొండ మండల కేంద్రంలోకి చెందిన సత్యశోధక్ పాఠశాల విద్యార్థిని నవంబర్ 04 నుంచి 06 వరకు సిద్ధిపేట జిల్లా గజ్వేల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల ప్రాంగణం (గర్ల్స్ ఎడ్యుకేషనల్ హబ్)లో తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 70వ స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి అండర్-19 బాలికల సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో నిజామాబాద్ జిల్లా బాలికల జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి ఛాంపియన్‌గా నిలిచింది. ఈ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన సత్యశోధక్ పాఠశాల విద్యార్థిని నర్మల స్నితికా రెడ్డి జట్టు విజయంలో భాగస్వామిగా స్వర్ణపతకం సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతగా నిలిచిన నిజామాబాద్ జిల్లా జట్టుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిచేటి చందన రవీందర్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీని అందజేశారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేత జట్టులో భాగస్వామిగా నిలిచిన స్నితికా రెడ్డిని పలువురు క్రీడాభిమానులు అభినందించారు. ఈ సందర్భంగా సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థిని నర్మల స్నితికా రెడ్డిని శనివారం పాఠశాలలో ప్రత్యేకంగా అభినందించారు. క్రీడల్లో నిరంతర సాధన, క్రమశిక్షణ, పట్టుదలతో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ఆసక్తి పెంపొందించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠశాల విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యతనిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొని స్నితికా రెడ్డిని అభినందించారు.

బాధిత కుటుంబానికి అండగా ఎస్ ఆర్ ఫౌండేషన్

లింగాయిపల్లిలో చెరువులో మునిగి తల్లీకూతుళ్ల మృతి..
కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

కామారెడ్డి : కామారెడ్డి మండలం లింగాయిపల్లి గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న విషాదకర ప్రమాదంలో సోమిశెట్టి మల్లేశం భార్య సోమిశెట్టి రజిత (40), ఆమె తండ్రి శంకరి పెద్ద నర్సయ్య (60) ప్రమాదవశాత్తు కోటాల్‌పల్లి చెరువులో నీట మునిగి మృతి చెందిన ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు ప్రాణాలు కోల్పోవడంతో ఆ కుటుంబం తీవ్ర దుఃఖంలో మునిగిపోయింది.

ఈ కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచేందుకు ఎస్ ఆర్ ఫౌండేషన్ ముందుకొచ్చి మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందించింది. మృతి చెందిన రజిత భర్త సోమిశెట్టి మల్లేశంను పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధలో ఉన్న కుటుంబానికి భరోసా కల్పిస్తూ తమ వంతు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జిల్లా గౌరవ అధ్యక్షులు మామిండ్ల అంజయ్య, మాజీ సర్పంచ్ కిషన్ గౌడ్, ఉప సర్పంచ్ సోమిశెట్టి రవి, తుజల్పూర్ మాజీ సర్పంచ్ చెల్లాపురం వెంకట్ గౌడ్, క్యాసంపల్లి తండా సర్పంచ్ భూక్యా శ్రీనునాయక్, వార్డు సభ్యుడు స్వామి, తోట మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

"పవర్" పంచ్ జనసేన దైతే ఆ కిక్కే వేరప్పా

.....జిల్లా పరిషత్ లో... జనసేన జండా ఎగురవేసిన సునేత్ర.
... 4151 ఓట్ల మెజారిటీతో జనసేన గోరంట్ల జడ్పిటిసి కైవసం.
.... గోరంట్ల మండలంలో ఎగిరిన జనసేన జెండా... జడ్పిటిసి జనసేన సొంతం.



గోరంట్ల నవంబర్ 7 సీమ వార్త. రికార్డులు బద్దలు చేయడం లో గాజు గ్లాసు చేసే పవర్ పంచ్ జన సేన దైతే ఆ కిక్కే వేరప్పా అనే తరహాలో గోరంట్ల మండల జిల్లా పరిషత్ స్థానాన్ని జనసేన సొంతం చేసుకుంది.జిల్లా పరిషత్ సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ఫలితాల్లో భాగంగా తీవ్ర ఉత్కంఠత మధ్య ఆదివారం తెల్లవారుజామున వెలువడిన ఫలితాల్లో గోరంట మండలంలో కూటమి తరపున బలపరిచిన జనసేన అభ్యర్థి సీనియర్ జనసేన నేత అనిల్ కుమార్ యాదవ్ భార్య సునేత్ర యాదవ్ 4151 ఓట్ల మెజార్టీతో గణ విజయం సాధించారు. గోరంట్ల మండలంలో జనసేన పార్టీ గుర్తు తరపున మొట్టమొదటిసారి జడ్పిటిసి స్థానానికి పోటీ చేసి 100% స్ట్రైట్ రేట్ తో జనసేన అభ్యర్థి విజయం సాధించడంపై గోరంట్ల మండలంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. ఎన్నికల కౌంటింగ్ లో జనసేన సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు సంతోష్, అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మందలపల్లి వైసీపీ కైవసం.

ఉత్కంఠత మధ్య గెలుపొందిన.... వైసీపీ అభ్యర్థి కృష్ణవేణి.

గోరంట్ల నవంబర్ 08 సీమ వార్త గోరంట్ల మండలం లోని మందలపల్లి ఎంపీటీసీ స్థానాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మందలపల్లి ఎంపీటీసీ స్థానం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున కృష్ణవేణి అధికార పార్టీ అభ్యర్థికి గట్టి పోటీ ఇచ్చి ఆఖరికి విజయం సాధించింది. విజయం సాధించిన అభ్యర్థి కృష్ణవేణి కి అధికారులు డిక్లరేషన్ ఫారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి భర్త గిరిధర్ రెడ్డి, ముసలి రెడ్డి, ఎంసీ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



బీరువా గుర్తుకు భారీ మెజారిటీతో పట్టం కట్టిన బొమ్మనహల్ మండల్ ప్రజలు

కూటమి, వైఎస్ఆర్సీపీ, కాంగ్రెస్ అభ్యర్థులకు గట్టి పోటీ ఇచ్చి స్వతంత్ర అభ్యర్థి కొత్తపల్లి మహేంద్ర ఘన విజయం

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా.. ప్రతి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా



బొమ్మనహల్, నవంబర్ 7 (సీమవార్త): బొమ్మనహల్ మండల జడ్పీటీసీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన కొత్తపల్లి మహేంద్ర బీరువా గుర్తుపై పోటీ చేసి ఘన విజయం సాధించారు. కూటమి అభ్యర్థి అలివేలు శ్రీనివాసులు, వైఎస్ఆర్సీపీ అభ్యర్థి ఎం. రాజకుమార్, కాంగ్రెస్ అభ్యర్థి కోరి నాగరాజుతో పాటు ఇతర అభ్యర్థులకు గట్టి పోటీ ఇస్తూ ప్రజల మద్దతుతో విజయకేతనం ఎగురవేశారు. ప్రధాన పార్టీల అభ్యర్థులను వెనక్కి నెట్టి స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించడం మండల రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా కొత్తపల్లి మహేంద్ర మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి, బీరువా గుర్తుకు ఓటు వేసి అఖండ విజయాన్ని అందించిన బొమ్మనహల్ మండల ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తన గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలకు, అభిమానులకు, యువతకు, పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తనను గెలిపించిన ప్రతి ఒక్కరికీ పాదాభివందనాలు చేస్తున్నానని పేర్కొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారమే నా ప్రథమ కర్తవ్యం

జడ్పీటీసీగా ఎన్నికైన అనంతరం తన బాధ్యత మరింత పెరిగిందని, పదవి అనేది ప్రజలకు సేవ చేయడానికి లభించిన గొప్ప అవకాశంగా భావిస్తున్నానని మహేంద్ర తెలిపారు. బొమ్మనహల్ మండలంలోని అన్ని గ్రామాలను సమానంగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామాల్లో నెలకొన్న తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుద్ధ్యం తదితర సమస్యలను స్వయంగా తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజలతో నేరుగా మాట్లాడతానని, పేదలు, రైతులు, కూలీలు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు.

పార్టీలకు అతీతంగా ప్రజలకు అందుబాటులో ఉంటా

తనను స్వతంత్ర అభ్యర్థిగా గెలిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, తనకు ఓటు వేసిన వారితో పాటు ఓటు వేయని వారందరికీ కూడా అందుబాటులో ఉంటానని మహేంద్ర తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరినీ సమానంగా గౌరవిస్తూ, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిని అవుతానని చెప్పారు. ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయకుండా, ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ బొమ్మనహల్ మండల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని కొత్తపల్లి మహేంద్ర స్పష్టం చేశారు. బీరువా గుర్తుకు ఓటు వేసి తనకు విజయాన్ని అందించిన బొమ్మనహల్ మండల ప్రజలందరికీ మరోసారి శిరస్సు వంచి పాదాభివందనాలు తెలియజేశారు.

పరిషత్ లో..... "పచ్చ"ని పౌరుషం..!!

పెనుగొండ నవంబర్ 7 సీమ వార్త.

పెనుకొండ నియోజకవర్గ పరిధిలో ఎంపీటీసీ ఎన్నికల్లో విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థులందరూ ఎన్నికల రిటర్నింగ్ అధికారుల నుంచి విజయ ధ్రువీకరణ పత్రాలు అందుకున్న అనంతరం పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి సవితమ్మ ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు కూడా పెద్ద సంఖ్యలో పార్టీ కార్యాలయానికి చేరుకుని తమ ఆనందాన్ని పంచుకున్నారు. విజయం సాధించిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మంత్రి సవితమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు మరోసారి మద్దతు తెలిపారని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులే ఈ విజయాలకు ప్రధాన కారణమని పేర్కొన్నారు.ప్రజలు తెలుగుదేశం పార్టీపై, కూటమి ప్రభుత్వంపై ఉంచిన నమ్మకానికి ఈ ఎన్నికల ఫలితాలు నిదర్శనమని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కష్టపడి పనిచేయడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అభిప్రాయపడ్డారు.ఎన్నికల్లో విజయం సాధించిన ఎంపీటీసీ అభ్యర్థులందరూ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు.రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో ప్రజల మధ్య ఉంటూ కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి సవిత ఆకాంక్షించారు.

కౌంటింగ్ వద్దకు... దూసుకొచ్చిన వైసిపి నేతలు..!!

....పురం కౌంటింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత.
.... పోలీసులకు వైసీపీ నేత వేణు రెడ్డి మధ్య తోపులాట.

హిందూపురం: నవంబర్ 7 సీమ వార్త. హిందూపురం నియోజకవర్గంలోని మూడు మండల సంబంధించి ఎంపీటీసీ జడ్పిటిసి కౌంటింగ్ ప్రక్రియ స్థానిక మహిళా పాలిటెక్నిక్ కళాశాల కౌంటింగ్ కేంద్రం లో ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత పరిణామం చోటుచేసుకుంది.. వైఎస్ఆర్సిపి నాయకుడు వేణు రెడ్డి తో పాటు వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున కౌంటింగ్ కేంద్రం వద్ద ఉన్న గేటును పోసుకొని లోపలికి వచ్చే ప్రయత్నం చేశారు. పోలీసులు వైఎస్ఆర్సిపి నాయకులు మధ్య తోపులాట జరిగింది. కౌంటింగ్ లోపల ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పిఏలు అక్రమాలకు పాల్పడుతున్న అంటూ , ఏకపక్షంగా కౌంటింగ్ సాగుతోందని వైసీపీ నాయకుడు వేణు రెడ్డి ఆరోపించారు. పోలీసులు వారిని కౌంటింగ్ ఎదుట లేకుండా అడ్డుకొని బయటికి పంపించేశారు. ఎవర్ని లోపల కనిపించేది లేదని స్పష్టం చేశారు. టిడిపి నాయకులు కూడా బయటకు వెళ్లిపోవడంతో, వైసిపి నాయకులను కూడా కౌంటింగ్ కేంద్రాల గురించి డీఎస్పీ రవిబాబు తో పాటు సిఐలు పోలీసులు ఎవరిని అనువదించేది లేదని పంపించేశారు. దీంతో ఉద్రిక్తత సద్దుమణిగింది.



